1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 148 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 12 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 148 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 12 April 2025 PAGES : 8 PRICE : 3/-


## ఆధునికకాల సవాళ్లకు భారతీయ వేదాల్లో పరిష్కారం

మధ్యప్రదేశ్‌లోని ఇసాగఢ్ ఆనంద్‌పుర్‌ధామ్‌లో శుక్రవారం పూజలు చేస్తున్న ప్రధాని మోదీ

4



## ఆస్తి పన్ను సమస్యలకు ఆరు నెలల్లో ఆన్‌లైన్‌లో పరిష్కారం

ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులో ప్రతి రూపాయికి న్యాయం చేస్తామన్న ఇలంబర్తి

అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తామని వెల్లడి

రూ. 3 వేల కోట్ల ఆస్తి పన్ను వసూళ్లను లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడి

4




# శ్రీరాముని స్ఫూర్తితో పాలన సాగిస్తా

ఒంటిమిట్టలో వైభవంగా రాములవారి కల్యాణోత్సవం

హాజరైన సీఎం చంద్రబాబు

రాములవారి ఆశీస్సులతో రాష్ట్రాన్ని సుభిక్షంగా మారుస్తానని ప్రతిజ్ఞ







(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 11)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శ్రీరాముని ఆదర్శాలతో పాలించి, రామరాజ్యంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఆయన, రాములవారి ఆశీస్సులతో రాష్ట్రాన్ని సుభిక్షంగా మారుస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ, సీతారాముల కల్యాణం ఎంతో వైభవంగా జరిగిందని, వారి దాంపత్యం అందరికీ ఆదర్శమని కొనియాడారు. "పరిపాలన అంటే శ్రీరాముని పాలనలా ఉండాలి. అప్పుడే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారు" అని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో భద్రాచలంలో రాములోరి దర్శనం చేసుకునే అవకాశముండేదని, విభజన తర్వాత ఒంటిమిట్టలో కోదండరాముడి కల్యాణాన్ని ప్రభుత్వపరంగా అత్యంత వైభవంగా జరపాలని నిర్ణయించామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, ఒంటిమిట్ట ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరిధిలోకి తీసుకురావడం జరిగిందని, ఆలయ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. టెంపుల్ టూరిజంలో భాగంగా ఒంటిమిట్ట ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, ఆలయ ప్రాంగణంలోని చెరువును సుందరీకరణ చేస్తున్నామని తెలిపారు. ఇక్కడకు వచ్చే భక్తులకు రెండు మూడు రోజులు ఉండేలా అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. దేవాలయాలు మన వారసత్వ సంపదని, వాటిని కాపాడుకోవడం మన కర్తవ్యమని ఆయన నొక్కి చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ అగ్రగామిగా నిలుస్తుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. తన దృష్టిలో రామరాజ్యం అంటే స్వర్ణాంధ్రప్రదేశ్‌ను నిర్మించడమేనని, పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. ప్రజల సహకారంతో ఆర్థిక అసమానతలు తగ్గించి, సుభిక్షమైన రాష్ట్రాన్ని నిర్మిస్తామని చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. శ్రీరాముని స్ఫూర్తితో ప్రజారంజక పాలన అందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

# విద్యుత్ ఉచితం.. రాయితీ అదనం

ఇళ్లపై సోలార్ ప్రాజెక్టులు పెట్టుకునే వారికి బంపర్ ఆఫర్

పీఎం సూర్యఘర్ కింద కేంద్రం నుంచి రాయితీ

కొన్ని నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ వర్తింపు

రాష్ట్రంలో 20 లక్షల ఇళ్లపై ఏర్పాటు లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 11)

సామాన్యుల ఇళ్లపైనా సౌర విద్యుత్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుంటే, ఇంటింటా సౌర విద్యుత్ కాంతులు విరజిమ్మడం కష్టమేమీ కాదు. పైగా అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించి లాభాలూ ఆర్జించవచ్చు. నెలానెలా కరెంటు బిల్లుల నుంచి ఉపశమనం పొందవచ్చు. పీఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలీ యోజన కింద 2027 మార్చి నాటికి సుమారు 20 లక్షల ఇళ్లపై 2 కిలోవాట్ల (కి.వా) సామర్థ్యం గల ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. తద్వారా సుమారు 4 వేల మెగావాట్ల విద్యుత్ అదనంగా అందుబాటులోకి రానుందని అంచనా. ఈ పథకం కింద గరిష్ఠంగా 3 కిలోవాట్ల ప్రాజెక్టుల వరకు కేంద్రం రాయితీ ఇస్తుంది. రాయితీ పోనూ, మిగిలిన మొత్తాన్ని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి రుణంగా తీసుకునే వీలుంది. జాతీయ పోర్టల్‌లోనే బ్యాంకులు, ఆర్థిక సంస్థల వివరాలను కేంద్రం అందుబాటులో ఉంచింది. 2 కి.వా ప్రాజెక్టు ఏర్పాటుకు సుమారు రూ.1.10 లక్షలు (ఇన్‌స్టలేషన్ ఛార్జీలతో కలిపి) ఖర్చు అవుతుందని అంచనా. ఇందులో కేంద్రమిచ్చే రాయితీ రూ.60 వేలు కాగా, మిగిలిన రూ.50 వేలు వినియోగదారులు భరించాలి. 2 కి.వా ప్రాజెక్టు ద్వారా నెలకు సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అంచనా. అందులో ఇంటి అవసరాలకు వాడుకోగా, మిగిలింది గ్రిడ్‌కు వెళ్తుంది. ప్రతినెలా గ్రిడ్‌కు అందించిన విద్యుత్‌ను లెక్కించి, డిస్కంలు యూనిట్‌కు రూ.2.09 చొప్పున వినియోగదారులకు చెల్లిస్తాయి. ఆ ప్రాజెక్టులను డిస్కంలే సబ్ రెస్కో (రూరల్ ఎలక్ట్రిక్ సప్లై కంపెనీ)ల మాదిరిగా పర్యవేక్షిస్తాయి.



# తమిళనాడులో బీజేపీ-అన్నాడీ ఎంకే పొత్తు...

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం

అసెంబ్లీ ఎన్నికలకు కలిసి బరిలో దిగాలని బీజేపీ, అన్నాడీఎంకే నిర్ణయం

ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్న పవన్ కల్యాణ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 11)

తమిళనాడు రాజకీయాల్లో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, అన్నాడీఎంకే పార్టీల మధ్య పొత్తు కుదిరింది. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. బీజేపీ-అన్నాడీఎంకే కూటమికి శుభాకాంక్షలు అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. తమిళనాడులో బీజేపీ, అన్నాడ ఎంకే కలిసి ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించుకోవడం ఆహ్వానించదగిన పరిణామం అని అభివర్ణించారు. కూటమి తరపున సీఎం అభ్యర్థిగా పళనిస్వామి పేరు ప్రకటించారని, తద్వారా పాలనాపరమైన అనుభవం ఉన్నవారికి బాధ్యతలు అప్పగిస్తామని తమిళనాడు ప్రజలకు కూటమి తెలియజేసిందని పవన్ కల్యాణ్ వివరించారు. ఈ సందర్భంగా పళనిస్వామికి అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఎన్డీయే పాలనా విధానాల ద్వారా రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమవుతుందని, తమిళనాడు రాష్ట్రానికి ఎన్డీయే కూటమి ద్వారా కచ్చితంగా మేలు చేకూరుతుందని స్పష్టం చేశారు.

# రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

మంగళగిరిలో మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమం

ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేశ్

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 11)

వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు కూడా వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. నేడు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు.

### గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకోలేదు

దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఇక్కడి ప్రజలు కోరారు. ఏడాదిలోగా బట్టలు పెట్టి మొదటి దశ ఇంటి పట్టాలు ఇస్తానని చెప్పా. 11 నెలల్లో హామీని నిలబెట్టుకునేందుకే మీ ముందుకు వచ్చా. గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగారు. జిరాక్స్ లకు, అర్జీలకే వేలరూపాయలు ఖర్చు చేశారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో యుద్ధప్రాతిపదికన కొలతలు తీశాం. ఆ వివరాలన్నీ వచ్చిన వెంటనే కేబినెట్ లో చర్చించి పాలసీ తీసుకువచ్చాం.

### రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు

వచ్చే వారం నుంచి ఇంటి పట్టాను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రెండేళ్లలో పట్టాను అమ్ముకునే హక్కు కూడా మీకు వస్తుంది. దయచేసి ఎవరూ అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. మన ప్రాంతం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది. అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం. ఇందుకు మీ అందరి సహకారం కావాలి. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తా.

మిగతా 2లో

**మొదటి పేజీ తరువాయి**

## ఆధునికకాల సవాళ్లకు భారతీయ వేదాల్లో పరిష్కారం

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 11)**

యుద్ధాలు, సంఘర్షణలు, మానవ విలువల క్షీణత వంటి ఆధునికకాల ప్రపంచ సవాళ్లకు భారతీయ వేదాల్లో చూపిన అద్వైత సిద్ధాంతం పరిష్కారాలు చూపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మధ్యప్రదేశ్‌లోని అశోక్‌నగర్ జిల్లా ఆనంద్‌పుర్ ధామ్‌ను ప్రధాని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మానవులందరూ ఒకటే అనే ఆలోచన ప్రపంచానికి వెలుగునిస్తుందని, సంఘర్షణలను అంతం చేయగలదని తెలిపారు. రుషులు, పండితులు, సాధువులతో కూడిన భారతదేశం విపత్కర పరిస్థితులు ఎదురైనపుడల్లా సమాజానికి మార్గం చూపిందన్నారు. పూజ్య స్వామి అద్వైత్ ఆనంద్‌జీ మహరాజ్ జీవితం ఈ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. ఆనంద్‌పుర్ ధామ్ పర్యావరణ పరిరక్షణలోనూ గొప్ప పాత్ర పోషిస్తోందని ప్రధాని ప్రశంసించారు.

## ఆస్తి పన్ను సమస్యలకు ఆరు నెలల్లో ఆన్‌లైన్‌లో పరిష్కారం

ఆస్తి పన్నుకు సంబంధించిన సమస్యలను ఆరు నెలల్లోనే ఆన్‌లైన్ ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. జీహెచ్‌ఎంసీకి ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులో ప్రతి రూపాయికి సముచిత న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ రెవెన్యూ, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, బిల్ కలెక్టర్లను అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. అభివృద్ధి పనుల కోసమే ఆస్తి పన్నును వినియోగిస్తామని ఆయన స్పష్టం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్ పరిధిలో రికార్డు స్థాయిలో రూ. 2 వేల కోట్లకు పైగా ఆస్తి పన్ను వసూలైన విషయాన్ని గుర్తు చేశారు. నగరంలో చేపట్టిన జీఐఎస్ సర్వే ద్వారా 9 లక్షల ఆస్తుల సర్వే పూర్తయిందని, దీని ద్వారా ఆస్తి పన్ను వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 3 వేల కోట్లను లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

రెండో కేబినెట్ లో మీటింగ్ లోనే అది క్లియర్

మంగళగిరి ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. రెండో కేబినెట్ మీటింగ్ లోనే ఇది క్లియర్ అయింది. ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ఏడాదిలోగా పూర్తి చేస్తాం. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందిస్తాం. లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. పార్క్ లు, చెరువులు అభివృద్ధి చేస్తాం. పిల్లలు ఆడుకునేందుకు క్రికెట్ టర్ఫ్ లు, బాస్కెట్ బాల్ కోర్టులు ఏర్పాటు చేస్తాం... అని లోకేశ్ వివరించారు.

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబెర్ డాక్టర్ స్వర్ణ గీత, కంచర్ల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)**

ఒంగోలు రిమ్స్ హాస్పిటల్లో నూతనంగా ఏర్పాటు చేసిన యాంజియోగ్రామ్ మెషిన్‌ని ప్రారంభించడానికి వచ్చిన ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబెర్ డాక్టర్ స్వర్ణ గీత , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల శ్రీనివాసులు కలిసారు. వారి వెంట పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖాసిం, పీవీ సురేష్ బాబు, చల్ల హరి ఉన్నారు.

## మానవత శాఖకు రూ.5 లక్షల విరాళం

ఉచిత అంబులెన్స్ వాగ్దానం నెరవేర్చిన పేర్ల శ్రీనివాసరావు (భవాని గ్రూప్స్)





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 11)**

పొదిలిలోని మానవత శాఖ ద్వారా పొదిలిలోని గొప్ప మనసుతో దాతృత్వాన్ని చాటుకుంటున్న దాతల సహకారంతో పలు సేవా కార్యక్రమాల ద్వారా ఇప్పటికే అన్ని వర్గాల ప్రజల ఆధారాభిమానాలను చూరగొంటూ పొదిలి పట్టణ, చుట్టుపక్కల ప్రాంతాల వారి మన్ననలను పొందుతుంది. అదే సందర్భంలో నేడు మానవత సంస్థకు అనేక విధాల సహాయ, సహకారాలు అందించిన, అందిస్తున్న పొదిలిలోని ప్రముఖ వ్యాపారస్తులు పేర్ల శ్రీనివాసరావు (భవాని గ్రూప్స్) గతంలో సంస్థ ఔన్నత్యాన్ని చాటే విధంగా ప్రకటించిన ఉచిత అంబులెన్స్ వాగ్దానాన్ని నెరవేర్చుతూ శుక్రవారం ఉదయం 11 గంటలకు మానవత నూతన నిర్మాణ భవనంలోని కార్యాలయంలో 5 లక్షల రూపాయలను విరాళంగా అందించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కమిటీ వారు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవత కమిటీ డైరెక్టర్‌లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్విస్ కళాశాలలో ముగిసిన ఐదురోజుల డ్రోన్ వర్క్ షాప్

పాల్గొన్న 120 మంది విద్యార్థులు

ఎన్ఐటీ రూర్కెలా, క్విస్ కాలేజి సంయుక్త నిర్వహణ

సెంట్రల్ గవర్నమెంట్ సౌజన్యంతో బూట్ క్యాంప్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, ఎన్ ఐటీ రూర్కెలా సంయుక్తంగా నిర్వహించిన ఐదు రోజుల బూట్ క్యాంప్ శుక్రవారం ముగిసింది. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారి సౌజన్యంతో నిర్వహించిన డ్రోన్ టెక్నాలజీ వర్క్ షాప్‌లో దాదాపు 120 మంది విద్యార్థులు పాల్గొని వివిధ అంశాల గురించి తెలుసుకున్నారు. వారు నేర్చుకున్న దానిని టెక్నికల్ పేపర్ల రూపంలో ప్రదర్శించి, వారి ఆలోచనలను పంచుకున్నారు. కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాలులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. సుబ్బారావు, ఎన్ ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ డాక్టర్ బాలాజీ, సీఎస్ సీడీఈ డీన్, డీపీఎస్ ఆర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇది అద్భుతమైన అవకాశం అని అన్నారు. ఈ వర్క్ షాప్ లో ఎన్నో నేర్చుకున్నారని, విద్యార్థులు స్టార్టప్ ఐడియాలతో ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఎన్ ఐటీ రూర్కెలా ప్రొఫెసర్లు డ్రోన్ టెక్నాలజీపై అద్భుతమైన వర్క్ షాప్ నిర్వహించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్ ఐటీ రూర్కెలా, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు డ్రోన్ టెక్నాలజీ అనేది రానున్న కాలంలో మరింత ప్రాచుర్యంలోకి వస్తుందని అన్నారు. క్విస్ కళాశాల విద్యార్థులకు కరిక్యులమ్ లో ఉన్న విషయాలను బోధించి సర్టిఫికెట్లు ఇవ్వడం కాదని, టెక్నికల్ నాలెడ్జ్, ఎంటర్ ప్రన్యూర్ షిప్, స్టారప్ట్ పెట్టేలా వర్క్ షాప్స్ నిర్వహిస్తామని, భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో ప్రోగ్రామ్ లు నిర్వహిస్తామని అన్నారు. ఎన్ ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ... క్విస్ విద్యార్థులకు అద్భుతమైన నాలెడ్జ ఉందని, ఇంతమంది వర్క్ షాప్ కి హాజరవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. క్విస్ కళాశాలతో ముందు ముందు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని, విద్యార్థులకు ఎన్ ఐటీ రూర్కెలా నుంచి సమ్మర్ ఇంటర్న్ షిప్ కూడా ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అనంతరం వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన డాక్టర్ భార్గవ్ ముగింపు ప్రసంగం చేశారు. వర్క్ షాప్ లో దాదాపు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. కార్యక్రమం నిర్వహించిన ఎన్ ఐటీ రూర్కెలా వారికి, ఫండింగ్ ఇచ్చిన మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులకు అద్భుతమైన వర్క్ షాప్ లు నిర్వహించడంలో క్విస్ యాజమాన్యం ఎప్పుడూ ముందు ఉంటుందని, ఈ సందర్భంగా సహకరించిన క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, వీటిని విద్యార్థులు మరింత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడూతు క్విస్ యాజమాన్యానికి, ఎన్ ఐటీ రూర్కెలా ప్రొఫెసర్లకి ధన్యవాదాలు తెలిపారు. గతంలో డ్రోన్ అంటే ఫొటోలు, వీడియోలు తీసేందుకే అని అనుకున్నామని, కానీ ఈ వర్క్ షాప్ తర్వాత ఆ ఆలోచన పూర్తిగా మారిపోయిందని, డ్రోన్ తో అద్భుతాలు సృష్టించవచ్చని తెలుసుకున్నామని అన్నారు.

## సాక్షి పత్రిక విలేకరుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

ఏపీయుడబ్ల్యూజే డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 11)**

పల్నాడు జిల్లాలో వాస్తవాలను ప్రచురించిన సాక్షి పత్రిక విలేకరులపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సీనియర్ పాత్రికేయులు ఓఏ మల్లిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లాలో సాక్షి విలేకరులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ ఎపియుడబ్లూజే ఆధ్వర్యంలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా ఉన్న పత్రిక వ్యవస్థపై, విలేకరులపైన అమానుషంగా దాడులు జరపడం, కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఏపీయుడబ్ల్యుజే నాయకులు జివిల్ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి. మోహన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కె బాజివలి, జిల్లా యూనియన్ కార్యవర్గ సభ్యులు ఎస్‌కె అన్ను, ఎపియుడబ్లూఎఫ్ నాయకులు వెన్నా శ్రీనివాస రెడ్డి, ఎమ్మిజె శాఖ రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కె బాబు, ఎపియుడబ్లూజే నాయకులు ఎస్ కె మహబూబ్ భాష, సయ్యద్ షాకీర్ హుస్సేన్, వేసపోగు రాజు, ఆదినారాయణ, మల్లికార్జున, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం పై సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో యూనియన్ నాయకులు అందజేశారు.

## కనిగిరిలో నూతన డయాలసిస్ భవనం నిర్మించాలి

ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌ను కోరిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల



**(షణ్ముఖ వెలుగు, , ఏప్రిల్ 11)**

ఒంగోలులో ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌ని కలిసి కనిగిరిలో శిథిలావస్థలో ఉన్న డయాలసిస్ కేంద్రం స్థానంలో నూతన డయాలసిస్ భవనం నిర్మించాలని, అలానే సరిపడ డయాలసిస్ పరికరాలు సమకూర్చవలెనని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులురెడ్డి మంత్రికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డి శివాజీ, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు పువ్వాడ దామోదర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 11)**

మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పొదిలి బీజేపీ కార్యాలయంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. సామాజిక న్యాయం, మహిళా విద్య, కుల వివక్ష నిర్మూలనకు అహర్నిశలు పోరాడిన సంస్కర్త పూలే జీవితాదర్శాలను స్మరించుకుంటూ పుల మాలలు వేశారు. సమాజంలో సమానత్వం, విద్య అనేవి మానవ హక్కులు అనే పూలే సందేశాన్ని ప్రస్తుత తరం పునరుద్ఘాటిస్తుండగా, ఆయన జయంతి సామాజిక న్యాయం కోసం పునరాలోచన చేసుకునే దినంగా బిజెపి ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్, ప్రధాన కార్యదర్శి ఎస్‌డీ ఖాదర్ భాష, షేక్ రఫీ, భార్గవ్ నాయుడు, దిబ్బారెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 11)**

మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నెల్లూరు మినీ బైపాసురోడ్డులోని ఆయన విగ్రహానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాళులర్పించారు. వర్ణ, కుల, లింగ వివక్షపై పోరాటం చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా సమాజానికి జ్యోతిరావు పూలే అందించిన సేవలను అందరం స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

## బిసి కులగణన అమలు పరచాలి

### బిసి సమన్వయ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి - ధరణికోట లక్ష్మీనారాయణ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)**

ప్రకాశం జిల్లా కలెక్టరేట్ దగ్గర బీసీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బి.సి.కులగణన అమలుపరచాలని మహా ధర్నా జరిగింది. బహుజన సమాజ్ పార్టీ , ప్రజా సంఘాలు మద్దతు తెలుపుతూ నాయకులు పాల్గొన్నారు. బీసీ లెక్కలు 52 శాతంగా తేలిందని దాన్ని బయట పెట్టాలని మహాధర్నా చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ధరణికోట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం కలెక్టర్లు ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందితో జనాభా లెక్కలు తీశారని దానిలో బీసీలు 52 శాతంగా తేలింది. అయితే కూటమి ప్రభుత్వం ఎప్పటిలాగే బీసీలకు 36% ఇస్తానని కేంద్రానికి లేఖ రాయటం ఆస్వాస్వదమని నిజంగా తెలుగుదేశం పార్టీకి బీసీల మీద ప్రేమ ఉంటే ప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి బీసీ లెక్కల బయటపెట్టి స్థానిక సంస్థల్లోనూ విద్యా,ఉద్యోగాల్లో 52% చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా చైర్మన్ బోట్ల సుబ్బారావు గారు మాట్లాడుతూ గత ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడం జరిగిందని ఎన్నికల నేపథ్యంలో బీసీ కులగణన లెక్కలు బయటికి రావటం జాప్యం జరిగిందని ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం 52 శాతం బీసీకుల లెక్కల ప్రకారం స్థానిక సంస్థల ఎలక్షన్స్ జరపాలని లేనియెడల అన్ని ప్రజాసంఘాలతో కలిసి బీసీల వాటా వచ్చేదాకా ఉద్యమం చేస్తామని తెలియజేశారు. బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు తాటిపర్తి వెంకటస్వామి గారు మాట్లాడుతూ బీసీల న్యాయమైన కోరిక తీరేవరకు బీఎస్పీ పార్టీ బీసీలకు అండగా ఉండదని తెలియజేశారు.. ఓ.పి.డి.ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావల సుధాకర్ మాట్లాడుతూ 75 సంవత్సరాల నుంచి బీసీలను మోసం చేయడం చాలని ప్రభుత్వం దగ్గర ఉన్న బీసీ లెక్కలు 52 శాతం బయటపెట్టి బీసీ జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలను విద్యా,ఉద్యోగాల్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు.ఇండిపెండెంట్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం మాట్లాడుతూ 70 సంవత్సరాల నుంచి బీసీలు మోసానికి గురవుతున్నారని వారికోసం ఇండిపెండెంట్ లేబర్ పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తుందని తెలిపారు.బీసీ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తాన్ రావు మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొట్ల రామారావు , బీసీ సమన్వయ కమిటీ జిల్లా కో-కన్వీనర్ పెద్దన్న,బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు కుట్టుబోయిన కోటి యాదవ్, బీసీ సమన్వయ కమిటీ జిల్లా కో-కన్వీనర్ కాకుమాను రవిచంద్ర,బి.సి.సమన్వయ కమిటీ జిల్లా కో కన్వీనర్ టి శివ ప్రసాద్, ఒంగోలు నియోజకవర్గ బీసీ సమన్వయ కమిటీ చైర్మన్ మోతే భాస్కర్,బి.సి. సమన్వయ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ నాగళ్ళ వీరాంజనేయులు,బీసీ సమన్వయ కమిటీ పట్టణ చైర్మన్ ఫణిదనపు సుధాకర్, బి.సి.సమన్వయ టౌన్ కన్వీనర్ పి శ్రీనివాసులు, జిల్లా మహిళా చైర్మన్ దూల దుర్గ భవాని యాదవ్,అప్పారావు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మహనీయుల ఆశయాలు కొనసాగించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుల ఆశయాలను కొనసాగించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా అనేక కార్యక్రమలను అమలు చేస్తున్నాయని చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో బీసీ కార్పొరేషన్ అధ్వర్యంలో నిర్వహించిన వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా బలహీన వర్గాలు, కాపు లబ్దిదారులకు మెగా రుణ మేళా, యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, టూరిజం కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు నగర మేయర్ గంగాధ సుజాత, డీఆర్వో చిన ఓబులేసులతో కలిసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూలే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు అవసరమైన రుణాలు పంపిణీ చేయడం తో పాటు అన్ని రంగాలలో వారి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉన్నాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులో ఇందుకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ-4, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముద్ర, పీఎంఈజీపీ, విశ్వకర్మ పథకాలు ఈ దిశగా తెచ్చిననేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 8 మంది బీసీలకు క్యాబినెట్ లో స్థానం కల్పించిందని మంత్రి అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర ఆవిష్కరణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం, వికసిత భారత్ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు వివరించారు. మంత్రి స్వామి మాట్లాడుతూ బీసీ సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. ఈ దిశగా అవసరమైన ఆర్థిక సహాయం చేసేలా కార్పోరేషన్లను బలోపేతం

# నాణ్యమైన వైద్య, విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)




రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వైద్య విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 6.06 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన గుండె సంబంధిత పరీక్షా కేంద్రము (క్యాత్ ల్యాబ్)ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఎపి టూరిజం డెవెలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డా. నుకసాని బాలాజీ, జనసేన పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి షేక్ రియాజ్‌లతో కలసి ప్రారంభించారు. అనంతరం జిజిహెచ్‌లో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, జిజిహెచ్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వైద్య విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టిఆర్ వైద్య సేవల ద్వారా పేద ప్రజలకు 25 లక్షల రూపాయల వరకు వైద్య సేవలు అందించడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుచున్నదని, ప్రేవెంటివ్ మెడిసన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ నియోజక వర్గాల్లో 100 బెడ్స్ తో అన్నీ మౌలిక సదుపాయాలతో మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. టీచింగ్ హాస్పిటల్స్ పై రాష్ట్ర ప్రభ్బుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. ప్రవేటు ఆసుపత్రుల్లో చేయలేని కొన్ని శస్త్రచికిత్సలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో (తరువాయి 4లో...)

4

# చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అట్టహాసంగా ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు

### వేద పండితుల మంగళ శాసనాలలో వార్షికోత్సవ వేడుకల అంకురార్పణ

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్‌కుమార్ దంపతులు

### భక్తి శ్రద్ధలతో శ్రీ అయ్యప్పస్వామి మహా పడి భజన

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఏప్రిల్ 11)



శ్రీ హరిహర క్షేత్రం ప్రతిష్టించి 18 సంవత్సరాలు పూర్తి చేసుకొని 19వ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆగమ విశారద కృష్ణ శర్మ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వార్షికోత్సవ వేడుకలు తొలి రోజు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల నిర్వహణలో గోపూజ, బ్రాహ్మణ అనుజ్ఞ, జ్యోతి ప్రజ్వలన, మహా గణపతి పూజ, క్షేత్ర ప్రతిష్టిత దేవతా మూర్తులకు పంచ వింశతి కలశ స్నపన అనంతరము తత్త దేవతా మూల మంత్ర హవన పూర్వకముగా ప్రాయశ్చిత్త హోమములు నిర్వహించారు. మహాగణపతి, విష్వక్సేన ఆరాధనలు, పుణ్యాహవాచన, పంచగవ్యప్రాసన మార్జనలు, రక్ష సూత్రధారణ, ఆచార్య రుత్విజవరణలు, విహిత మంట పార్చన, మృత్సంగ్రహణము, అంకురారోహణ, ప్రధాన దేవతా వాహనాదులు, సర్వతో భద్ర మండప ఆవాహన, ప్రధాన కలశ స్థాపన, అగ్నిమధన, అగ్ని ప్రతిష్ట, శ్రీ చక్ర నవర్చన, మహా విద్యా పారాయణ, చండి సప్త సతి పారాయణ హవనాదులు, శ్రీ సుదర్శన మన్యు సూక్త హవనాదులు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు, వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలతో పూర్ణ కుంభం స్వాగతం పలికారు. అనంతరం (తరువాయి 5లో...)

# బయటకు రావాలంటే గొడుగు పట్టాల్సిందే

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)

రాష్ట్రంలో మండుతున్న ఎండ తాకిడి తట్టుకోలేక ప్రజలు గొడుగు వేసుకొని బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. స్కూలుకు వెళ్లే విద్యార్థినులు మండుతున్న ఎండ తీవ్రత తట్టుకోలేక ఒంగోలులోని అగ్రహారం గేటు వద్ద గొడుగులు వేసుకొని స్కూల్‌కి వెళ్తున్న దృశ్యాన్ని షణ్ముఖ వెలుగు దినపత్రిక స్టాఫ్ ఫొటోగ్రాఫర్ ఉబ్బా అశోక్ క్లిక్ మనిపించాడు. (తరువాయి 4లో...)



# జ్యోతిరావుపూలే ఆదర్శంగా రాష్ట్రంలో కస్తూర్బా బాలికా విద్యాలయాలు



### నియోజకవర్గ పరిధిలో రూ.3 కోట్లతో రెండు విద్యాలయాల నిర్మాణం

### బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది

### ప్రైవేటు స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

### వైసీపీ ప్రభుత్వ చర్యలతో 12,000 మందిపైగా పాఠశాల విద్యకు దూరం

### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 11)

దశాబ్దాల క్రితమే మహిళల విద్య కొరకు అలుపెరగని పోరాటం చేసిన జ్యోతీరావు పూలే, సావిత్రీబాయిల ఆదర్శంగా రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ, ఏల్చూరులలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలకు మంత్రి గొట్టిపాటి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.3 కోట్లతో రెండు బాలికల విద్యాలయాను నిర్మిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బాలికల విద్య పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు స్పష్టం చేశారు. ఆరు నెలల వ్యవధిలోనే విద్యాలయాల నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థినిలకు అందుబాటులోకి తీసుకు వస్తామని మంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో పాఠశాల విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం విద్యను పేదలకు దూరం చేయడమే కాకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కస్తూర్బా విద్యాలయాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అదే విధంగా వైసీపీ ప్రభుత్వం దాదాపు 12,000 మంది పైగా విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమై, డ్రాపవుట్స్ గా మిగిలారని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక హక్కు అయిన విద్యను అందరికీ అందించే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ ప్రణాళికలు రూపొందించారని వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు స్కూల్స్ కు ధీటుగా అభివృద్ధి చేసేందుకు మంత్రి లోకేష్ నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. అదే విధంగా దాతల సహకారంతో కస్తూర్బా విద్యాలయాల బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు గొట్టిపాటి వెల్లడించారు. (తరువాయి 4లో...)

# మహనీయుల ఆశయాలు కొనసాగించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి











చేస్తున్నట్లు తెలిపారు. రుణాల పంపిణీకి పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. బలహీన వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రుణాలను సద్వినియోగం చేసుకుని మెరుగైన జీవనోపాధి పొందాలని లబ్దిదారులకు పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలేను స్పూర్తిగా తీసుకుని జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అక్షరాస్యత 62 శాతంగా వుందని, మహిళలలో అక్షరాస్యత 53 శాతమేనని చెప్పారు. ఈ పరిస్థితిని మెరుగు పరచడంలో అందరు భాగస్వాములు కావాలని ఆమె కోరారు. జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విజన్ డాక్యుమెంట్ లో ఆయా అంశాలకు ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని ఆమె గుర్తు చేసారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి విద్య అవసరాన్ని పూలే ఆనాడే గుర్తించారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా అదిశగానే పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నూకాసాని బాలాజీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని కాంక్షించిన పూలే, అంబేద్కర్ ల స్పూర్తి తో ఆయా వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఒంగోలులో బీసీ భవనం నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కలెక్టరును కోరారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఏకంగా గాంధీజీలోని 'మహాత్మా' అని పిలిపించుకున్న గొప్ప సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని విశ్వసించి, తన భార్యను చదివించి, ఇతర మహిళలకు పాఠాలు చెప్పేలా టీచర్ ను చేసిన అభ్యుదయవాది పూలే అని కొనియాడారు. బీసీ సంఘ నాయకులు చిరంజీవి, ఇతర లబ్దిదారులు ఈ సందర్భంగా మాట్లాడారు. స్వయం ఉపాధి కోసం 671 మందికి రూ.16.77 కోట్ల విలువైన రుణాల మెగా చెక్కును ఈ కార్యక్రమం లో అందించారు. లబ్దిదారులకు రుణ మంజూరు పత్రాలను కూడా పంపిణీ చేసారు. అనంతరం జీవనోపాదికి అవసరమైన ట్రాక్టర్లు, కుట్టు మిషన్లు, ఇతర యూనిట్లు పొందిన లబ్దిదారులతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రులు, ఇతర అతిథులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పోరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వరరావు, ఎల్‌డీఎం రమేష్, నాయీ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ రమేష్, గౌడ కార్పోరేషన్ డైరెక్టర్ రామచంద్ర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ సెంటర్‌లో ఉన్న పూలే విగ్రహానికి మంత్రులు సత్య కుమార్ యాదవ్, మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, టూరిజం కార్పోరేషన్ చైర్మన్ నుకసాని బాలాజీ, ఒంగోలు నగర మేయర్ గంగాధ సుజాత, డీఆర్వో బి.చిన ఓబులేసు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, ఎస్సీ సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, మైనార్టీ కార్పోరేషన్ ఈడీ ధనలక్ష్మి, డీఈవో కిరణ్ కుమార్, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. తొలుత విద్యుత్ భవన్ వద్ద వున్న పూలే విగ్రహానికి కూడా మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు పుష్పాంజలి ఘటించారు.

**జీవనోపాధికి ఊతం**

**శ్రీవాణి (లబ్ధిదారు), టంగుటూరు**

నేను బట్టల వ్యాపారం చేయడానికి అవసరమైన రుణం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశాను. ప్రభుత్వం నాకు రుణం మంజూరు చేసింది. ఈ విధమైన ఆర్థిక సహాయం నాకు లభించడం ఇదే నాకు మొదటిసారి. మెరుగైన జీవనోపాధి కోసం దీనిని వినియోగించుకుంటాను.

**వ్యాపార అభివృద్ధికి దోహదం**

**కంచర్ల చెన్నకేశవరావు (లబ్ధిదారుడు), ఎండ్లూరు**

నేను కిరాణ షాపు ఏర్పాటు చేసుకున్నాను. రుణం కోసం దరఖస్తూ చేయగా ప్రభుత్వం మంజూరు చేసింది. మొదటి సారి నాకు ఇలాంటి ఋణం లభించినందుకు సంతోషంగా వుంది. ఈ డబ్బులతో షాప్‌ను విస్తరించుకుంటాను. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

# బయటకు రావాలంటే గొడుగు పట్టాల్సిందే









## జ్యోతిరావుపూలే ఆదర్శంగా రాష్టంలో కస్తూర్బా బాలికా విద్యాలయాలు









**రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ...**

రాయితీ వ్యవసాయ పనిముట్లతో అన్నదాతకు ఆర్థిక చేయూత లభిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు ప్రజా వేదిక నిర్వహించిన మంత్రి... ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా వేదిక ద్వారా వచ్చిన విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలని.. అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. స్థానిక రైతులకు వ్యవసాయ పరికరాలను మంత్రి గొట్టిపాటి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఎంతో ఉపయుక్తమైన ఆదరణ పథకాన్ని రద్దు చేసిందని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టంలోనూ అవినీతికి పాల్పడిన వైసీపీ నేతలు పేదల నోళ్లు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఆదరణ పథకాన్ని పునరుద్ధరించిందన్నారు. అదే విధంగా ఉపాధి హామీ చట్టాన్నిపటిష్టంగా అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య, విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత













మెరుగైన వైద్యం అందుతున్నదని ప్రజల్లో భావన కలిగేలా వైద్యులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి ప్రజలకు వైద్య సేవలందించడంలో వైద్యులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికినీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళితే మెరుగైన వైద్యం అందింది అనే భావన ప్రజల్లో ఏర్పడేలా వైద్యులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్స్ చాలా పేద కుటుంబాల నుండి వస్తుంటారని, వారికి మెరుగైన వైద్య సేవలందిస్తే, ఆయా కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేవారౌతారన్నారు. రిమ్స్ లో సానిటేషన్, సెక్యూరిటి సేవలు మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి ఆసుపత్రి సుపరింటెండెంట్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలపట్ల ప్రజల్లో భరోసా కల్పించి వారి మెరుగైన వైద్యం అందించాల్సిన భాధ్యత వైద్యులపై వుందని, అందుకనుగుణంగా వైద్యులు పనిచేయాలన్నారు. రిమ్స్ అభివృద్ధికి ఒంగోలు శాసన సభ్యులుగా తన వంతు కృషి చేస్తానన్నారు. మంచి వాతావరణంలో వైద్య సేవలు అందేలా పారిశుధ్య ఏర్పాట్లుపై దృష్టి చారించాల్సిన అవసరం ఉందని ఆయన జిజిహెచ్ సుపరింటెండెంట్ కు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి తిలకించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ రిమ్స్ ఆవరణలో వైద్య విద్యార్థులతో కలసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సుపరింటెండెంట్ జమున, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు, జిజిహెచ్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూలే, అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుంది

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)
బిజెపి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఒంగోలు విద్యుత్ భవనం ఎదురుగా ఉన్న జ్యోతిబాపూలే విగ్రహం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు కూడా రాష్ట్రమంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావునూకసాని బాలాజీ లతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బిజెపి ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిబాపూలే 199 వ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సత్యశోధక సమాజాన్ని స్థాపించి మహిళా విద్యకు పూనుకున్నారని , ఈ నేపథ్యంలో ఎన్నో అవమానాలకు గురయ్యారని అన్నారు. సహచరి సావిత్రిబాయి పూలేని మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు విద్యనందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వారికి సభ్యులు కళ్యాణ చక్రవర్తి, జిల్లా ఇన్చార్జి రవిశంకర్, ఒంగోలు అసెంబ్లీ ఇన్చార్జి యోగయ్య యాదవ్, బాపట్ల ఇంచార్జి కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డి శివాజీ, దామోదర్, విజయరావు సత్యవతి శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయుడు

## మహాత్మా జ్యోతిరావు పూలే
## మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 11)
సామాజిక సంస్కరణలకు నాంది పలికిన మహానీయుడు మహాత్మా జ్యోతిరావులే అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. శుక్రవారం జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బల్లికురవ లో కూటమి నేతలతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు పూలే కృషిచేశారని తెలిపారు. తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పూలే అని అభివర్ణించారు. సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యమని.స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు. సమ సమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమన్నారు.పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని అన్నారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పునికిపుచ్చుకున్నారని. ఆయన బాటలో పయనిస్తూ... పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం పి4 విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కనీసం 20శాతం (30లక్షల) కుటుంబాలను పేదరికం నుండి గట్టెక్కించాలనే లక్ష్య సాధన దిశగా ముందుకు ప్రణాళికలు రూపొందించారని సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న ధనవంతులు, దాతృత్వం కలిగిన వారి సాయంతో పేదలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి ఉపకరించేలా ప్రోత్సహిస్తున్నారని. పేదరిక నిర్మూలనకు ఇది ఓ చక్కటి ఆదర్శవంతమైన కార్యక్రమమని మంత్రి గొట్టిపాటి అన్నారు.

# మహమ్మదాపురంలో జ్యోతిబాపూలే జయంతి

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఏప్రిల్ 11)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహమ్మదాపురంలో శుక్రవారం జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ, ఇతర సిబ్బంది జ్యోతిబాపూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిబాపూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, దిగువ కులాల ప్రజలు తమ హక్కులు పొందడానికి చేసిన సేవల గురించి, బాలికలకు విద్య అందించేందుకు చేసిన ప్రయత్నం గురించి, కుల వివక్ష పై చేసిన పోరాటం గురించి వివిధ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాల నాగమణి , ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులైన భాస్కర్ రెడ్డి, దద్దాల శ్రీనివాసులు, నారాయణ, మర్రి మోషే, బాలయ్య, శశి భూషణ్, శ్రీనివాసులు, భాష,వెంకటేశ్వర్లు, హిమబిందు, శ్రీదేవి, సుజాత, విజయలక్ష్మి, కిషోర్, సంధాని, కృష్ణారెడ్డి, భారతి పాల్గొన్నారు.



# వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 11)
సామాజిక న్యాయ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పట్టణంలోని రూరల్ పోలీస్ దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహంకు పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, సంఘసంస్కర్తగా వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన దార్శినికులు పూలే. దళిత బహుజనోద్ధారన కోసం మహాత్మా పూలే జీవిత కాలపు కృషి భారత సమాజంలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో జ్యోతిబాపూలే జయంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు సూచన మేరకు ఒంగోలు నగరంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి ఒంగోలు నియోజకవర్గం టీడీపీ నాయకులు నివాళులర్పించారు.



# చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అట్టహాసంగా ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు

శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలసి క్షేత్రంలో కొలువై ఉన్న సర్వ దేవతా మూల విరాట్టులకు విశేష పూజలు నిర్వహించారు. 19వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రం సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా మూల విరాట్టులకు విశేషపూల అలంకారాలు, విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో శోభాయమానంగా తీర్చి దిద్దారు. ఆధ్యాత్మిక వాతావరణ శోభతో శ్రీ హరిహర క్షేత్రం నెలకొంది.

### వైభవంగా శ్రీ హరిహర సుత అయ్యప్పస్వామి వారి అష్టాదశ సోపాన పడి పూజ కార్యక్రమం

హరిహర క్షేత్రం 19 వ వార్షికోత్సవం సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ప్రముఖ వేద పండితులు ఆగమ విశారద కృష్ణ శర్మ నిర్వహణలో అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్ర మం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాక్ష్యాత్తూ శబరిమల సన్నిదానం తలపించె రీతిలో అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి శరణం అయ్యప్ప స్వామి శరణ ఘోషతో శ్రీ హరిహర క్షేత్రం శబరిమలను తలపించింది. మహా పడి భజన అనంతరం మాజీమంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ శ్రీ హరిహర క్షేత్రం 19 వ వార్షికోత్సవం. దేవ దేవుని ఆశీస్సులతో వార్షికోత్సవ వేడుకలు శనివారం అనేక విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూన్నట్లు తెలిపారు. దేవ దేవుని అనుగ్రహముతో విశేష పూజా కార్యక్రమాలకు అంకురార్పణ చేసినట్లు తెలిపారు. శివ కేశవులు కొలువై ఉన్న శ్రీ హరి హర క్షేత్రం 19 వ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులు, రుత్వికులు ఆధ్వర్యంలో శనివారం మహా పూర్ణాహుతి, మహా కుంభా బిషేకం, క్షేత్ర దేవతలకు అభిషేకాలు, ఉత్సవ మూర్తుల నగరోత్సవం, రాత్రి కి శివ పార్వతుల శాంతి కల్యాణం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అందరూ పాల్గొని క్షేత్ర దర్శనం చేసుకుని స్వామి వారి దర్శనం, ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు. శ్రీ హరిహర క్షేత్రం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వార్షికోత్సవానికి విచ్చేసిన భక్తులకు, ఉచిత బస్, అన్నదాన సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.











# మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 11)
నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సామాజిక సంస్కర్త, బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పూలే చిత్రపటానికి వైసీపీ జిల్లా బీసీ నాయకులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ , ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీల అభ్యున్నతికి, మహిళా విద్యావ్యాప్తికి పూలే చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. పూలే చేసిన కృషి ఫలితంగా ఈరోజు సమాజంలో బీసీ వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరూస్వేచ్ఛ, సమానత్వంతో అన్ని హక్కులు పొందుతూ సమాజంలో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. అదే స్ఫూర్తితో వైయస్ జగన్మోహన్ రెడ్డి నా ఎస్టీ, ఎస్సీ, నా బీసీ, నా మైనారిటీ అని వారందరినీ ముందుకు తీసుకురావాలని ఆలోచనతో అనేక సంక్షేమ ఫలాలు అందించిన విషయం మనందరికీ తెలిసిందేనన్నారు. ఇదే వరవడితో మవైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ద్వారా మరింత మెరుగ్గాబడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఉంటే ఉన్న ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో అన్నదాతకు భారీగా నష్టం

## వానకు తడిసిన సుమారు 10 వేల పుట్ల ధాన్యం
## కష్టాల్లో ఉన్న రైతుకు అండగా ఉంటాం
## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 11)
కష్టాల్లో ఉన్న రైతుకు అండగా ఉంటాం అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. వెంకటాచలం మండలం ఇస్కపాళెం, ఈదగాలి, తాటిపర్తిపాళెం, పూడిపర్తి గ్రామాల్లో తడిచిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. గురువారం రాత్రి రాత్రి కురిసిన అకాల వర్షానికి కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి పోవడానికి బాధాకరమన్నారు. ఒక్కో గ్రామంలో వేలాది పుట్లు తడిచిపోయాయి. ఇప్పుడు ఆ ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి రైతులకు ఖర్చులు రెట్టింపవుతున్నాయి. ధాన్యం కూడా రంగుమారి తక్కువ ధరకు అడిగే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

# తురిమెళ్ళ పాఠశాలలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 11)
అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహానీయుడు జ్యోతిబాపూలే అని ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. భాస్కర్ నాయుడు అన్నారు. మండలంలోని ఎన్ఆర్ తురిమెళ్ళ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, మహిళా అభ్యుదయం కోసం కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నాయుడు, ఉపాధ్యాయుని పివిఎన్ కళ్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



# బీసీల సంక్షేమానికి కట్టుబడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

**యావత్ భారతదేశం గర్వించదగ్గ మహానేత మహాత్మాజ్యోతిరావు పూలే**
**నామినేటెడ్ పదవుల్లో బీసీ వర్గాలకు ప్రాధాన్యత**
**అందరికి విద్య అందించడమే లక్ష్యం**
**మెగా డిఎస్సి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ యువతకు ఉచిత శిక్షణ**
**జిల్లాలో 500 మంది బీసీ యువతకు రూ.11.4 కోట్ల సబ్సిడీ రుణాలు**
**రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 11)**

బీసీల సంక్షేమం, రాజకీయ ప్రాధాన్యతకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, పలువురు బీసీ నాయకులు, అధికారులు హాజరయ్యారు. తొలుత మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి మంత్రి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో జయంతి వేడుకలను ప్రారంభించారు. జిల్లాలో 500మంది బీసీ యువతకు స్వయం ఉపాధిపథకాల కింద 11.4 కోట్ల సబ్సిడీ రుణాల మెగా చెక్కును మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ యావత్ భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు పూలే అని, ఆయన గొప్పగొప్ప ఆలోచనలతో దేశంలో అట్టడుగున వున్న ప్రజలకు మేలు చేకూరేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆ మార్గదర్శి చూపిన బాటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తూ పేద వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నట్లు చెప్పారు. విద్యతోనే పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని, ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వాలు విద్యకు పెద్దపీట వేస్తున్నాయని చెప్పారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కూడా గ్రామీణ ప్రాంత ప్రజల అభ్యున్నతి, విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ఆలోచన చేస్తూనే వున్నాయని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి కూడా విద్యను అందించాలనే లక్ష్యంతో తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఈ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నూతన విద్యావిధానం అమలుకు అనేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో కూడా విద్యాభివృద్ధికి జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేకంగా శ్రద్ధపెడుతున్నారని, ఎలాంటి కార్యక్రమాలు అమలుచేయాలో కూడా తాము చర్చించినట్లు మంత్రి చెప్పారు. తన నియోజకవర్గమైన ఆత్మకూరులో బాలికా విద్యకు పెద్దపీఠ వేస్తూ అనేక గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరం నుంచే బీసీ బాలికల జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

**బీసీల సంక్షేమమే లక్ష్యంగా పెద్దఎత్తున కార్యక్రమాలు మంత్రి ఆనం**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీలకు అండగా వుంటూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. బీసీ ప్రొటెక్షన్ యాక్ట్ రూపొందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. చేనేత వర్గాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. హ్యాండ్‌లూమ్స్ కార్మికులకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్ వాడే కార్మికులకు





నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. బీసీల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి కార్యకలాపాలకు చేయూతనందించేందుకు వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. 2025-26 సంవత్సరంలో రూ.896 కోట్ల సబ్సిడీ కోసం బడ్జెట్‌లో కేటాయించినట్లు చెప్పారు. ఆదరణ పథకం-3 ద్వారా వివిధ చేతివృత్తుల వారికి పనిముట్లు పంపిణీ కోసం ఆదరణ-3 పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. 2025-26లో ఆదరణ-3 పథకం కోసం రూ.వెయ్యికోట్లు కేటాయించినట్లు చెప్పారు. పిఎం సూర్యఘర్ పథకం ద్వారా రెండు కిలోవాట్ల కెపాసిటీ 1.20లక్షలు విలువ గల సోలార్ ప్యానల్స్‌ను కేంద్రప్రభుత్వం 60వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేలు సబ్సిడితో అందిస్తుందని చెప్పారు. కేవలం రూ.40వేలు మాత్రమే లబ్ధిదారులు ఖర్చుపెడితే జీవితాంతం ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకుంటూ, మిగులు విద్యుత్‌ను ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రతినెలా లబ్ధిదారుని ఖాతాకు నగదు జమచేస్తుందన్నారు. బీసీ యువత ఉద్యోగ అవకాశాల పెంపుదల కోసం బీసీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటుచేసి ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. సివిల్ సర్వీసు ఉద్యోగాలు, ఇతర ఉన్నత ఉద్యోగాలు పొందేలా ఈ స్టడీ సర్కిళ్లు ఉపయోగపడుతున్నాయన్నారు. అలాగే త్వరలో నిర్వహించనున్న మెగా డిఎస్సి పరీక్షల్లో విజయం సాధించేలా బీసీ యువతకు రాష్ట్రంలోని 26 జిల్లాలో జిల్లాకు 220మంది చొప్పున 5720మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డిఎస్సి కోచింగ్‌ను ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 47 కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. మూడునెలల శిక్షణ అనంతరం 6200విలువ గల కుట్టుమిషన్‌ను ఉచితంగా అందించి మహిళలు స్వశక్తితో జీవించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. తొలుత పలువురు బీసీ సంఘ నాయకులు బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అమలుచేయాలని కోరగా, ఇందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా వుందని, అయితే ఇది రాజ్యాంగపరమైన అంశమని, కేంద్రప్రభుత్వం ఆమోదించిన వెంటనే అమలుచేసేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సిద్ధంగా వుందని మంత్రి చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందని, చంద్రబాబునాయుడు కూడా రాష్ట్రంలో బీసీలకు నామినేటెడ్ పదవుల్లో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. అలాగే నెల్లూరులో బీసీ భవన్ పూర్తి చేయాలని పలువురు కోరగా రూ.5.27 కోట్లుతో నెల్లూరులో బీసీ భవన్ పూర్తికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. జిల్లాలోని బీసీ జూనియర్ కళాశాల హాస్టళ్లకు సొంత భవనాలు లేవని, మెరుగైన వసతులు లేవని మంత్రి దృష్టికి తీసుకురాగా, స్పందించిన మంత్రి ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. వందలాది కోట్ల రూపాయలను బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఖర్చుచేస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు. జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆదర్శ భావాలను భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా ప్రతిఏటా ఆయన జయంతిని ఘనంగా నిర్వహించుకున్నట్లు చెప్పారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగాలని, సామాజిక న్యాయంతోనే అట్టడగు వర్గాల అభ్యున్నతి సాధ్యమని నమ్మి జీవితాంతం పేదవర్గాల కోసం పనిచేసిన మహానేత పూలే అని, ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ పయనించి భవిష్యత్ తరాగలకు ఆ మహనీయుని గొప్ప భావాలు అందించాలని ఈ సందర్భంగా జేసీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, ఎస్సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాసులు, పలువురు బీసీ సంఘనాయకులు, బీసీ సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 121 మంది క్విస్ విద్యార్థుల రక్తదానం

**రిమ్స్, క్విస్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**
**అభినందించిన యాజమాన్యం**






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. రిమ్స్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, క్విస్ ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ సంయుక్త ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. ఈ శిబిరంలో 121 మంది క్విస్ విద్యార్థులు, ఫ్యాకల్టీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. వేసవిలో రక్తం అవసరం చాలా ఎక్కువగా ఉంటుందని, కానీ నిల్వలు మాత్రమే తక్కువగా ఉంటాయని, అలాంటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఈ సందర్భంగా కల్యాణ్ చక్రవర్తి పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, హెచ్ వోడీ డాక్టర్ జి శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమాన్ని కల్చరల్స్, ఎన్ ఎస్ ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, స్టూడెంట్ అసోసియేట్ డీన్ డాక్టర్ వాసుబాబు పర్యవేక్షించారు. కార్యక్రమంలో రిమ్స్‌కి చెందిన డాక్టర్ మానసేశ్, సుధ, మోహన్‌రెడ్డి, సుధీర్ బాబు, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి విగ్రహానికి నివాళులర్పించిన జనసేన నాయకుడు కిషోర్






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 11)**

జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మిని బైపాస్ నందు వారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బీసీ కులగణనమేమెంతో మాకంతమా వాటా మాకు ముద్దు అంటూ ఏ పీ బీసీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న వేదిక లో గునుకుల కిషోర్ పాల్గొన్నారు. సామాజిక న్యాయం కోసం మొదటిగా పోరాడింది ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షుడు చిరంజీవి అని, ప్రజారాజ్యం పార్టీ జనసేన పార్టీగా ఈరోజున రూపాంతరం చెందిందన్నారు. వెనుకబడిన తరగతుల వారికి ఎక్కువ రాజకీయ అవకాశాలు ఇచ్చిన దేశంలోని మొట్టమొదటి పార్టీ ప్రజారాజ్యం పార్టీ అన్నారు. ఇప్పటికీ పవన్ కళ్యాణ్ అన్ని కులాలను కలుపుకుంటూ వారి హక్కులను సాధించుకుంటూ ఆరోజున మహాత్ముల ఆశయం అన్ని వర్గాల వారికి అభివృద్ధి ఫలాలు అందే విధంగా పనిచేయాలని కోరుకుంటున్నారు. ఎవరికీ పలానా కులంలో పుట్టాలని కోరుకునే ఛాయిస్ లేదు కాబట్టి ఎవరి కులాల సంఖ్యను బట్టి వారు హక్కుల కోసం ప్రభుత్వం నిర్మించిన కోరవచ్చన్నారు. ఎవరి హక్కులు కోసం వారు పోరాటం సమంజసమే మీ ఆలోచనలను పెద్దలకు తెలియపరుస్తారని మాటిచ్చారు.

# భీమవరం సచివాలయం2లో భూ సమస్యలపై రెవెన్యూ గ్రామ సభ 6 అర్జీలు స్వీకరణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 11)

మండల పరిధిలోని భీమవరం సచివాలయం 2లో తహసీల్దార్ టి శ్రీనివాసులు ఆదేశాల మేరకు వీఆర్వో పేరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. భూ సర్వేలు ఆన్‌లైన్‌లో భూ విస్తరణలో తప్పులు ఉన్న, సర్వే నెంబర్లు ఆన్ లైన్ లో నమోదు కాకపోయినా, పాస్ బుక్ లో పాత లబ్ధిదారుల పేర్లు ఉండి కొత్త వాళ్ల పేర్లు నమోదు కాకపోయినా భూమికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే ఈ గ్రామ సభలో అర్జీలు పెట్టుకోవచ్చని ఆయన తెలిపారు. దీని ద్వారా 6 అర్జీలు స్వీకరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వీఆర్వో పేరయ్య, సెక్రటరీ ఎస్.కె నవీద్, సచివాలయ సిబ్బంది, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎమ్ ఎన్ రెడ్డి జన్మదిన వేడుక
# నిండు మనస్సుతో ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 11)**





సినీ నటుడు, మాజీ డిఆర్‌యు సిసి మెంబర్ ఎం.ఎన్ రెడ్డి (ముమ్మడి నరసింహారెడ్డి) జన్మదిన వేడుకలు దరిమడుగు గ్రామం ఆటోనగర్‌లోని తన కార్యాలయంలో కుటుంబ సభ్యులు, మిత్రులు, సన్నిహితుల మధ్య ఘనంగా జరిగాయి. మిత్రులు ఎమ్.ఎన్ రెడ్డి చేత కేక్ కట్ చేయించి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆపదలో ఉండే వారికి ఆపద్బాంధవుడిగా సహాయం చేస్తూ మంచికి మారుపేరుగా నిలిచిన ప్రాణ మిత్రుడు ఎమ్ ఎన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లి మరెన్నో పుట్టినరోజు వేడుకలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్.ఎన్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, ఫేస్ బుక్ ల ద్వారా నిండు మనస్సుతో ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క మిత్రుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో ఎమ్ ఎన్ రెడ్డి, షేక్ అన్వర్ హుస్సేన్‌ల కుటుంబ సభ్యులు, కే ఎల్ రాజు, గెల్లి చౌడేశ్వరరావు, సుబ్బారావు, దుర్గ, బాలకృష్ణ, చోటు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణా చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఫేర్‌వెల్ పార్టీ

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 11)**

భావోద్వేగాలు, ఆనందం, కృతజ్ఞతలతో నిండిన ఫేర్‌వెల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కృష్ణా చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 2021-25 బ్యాచ్ విద్యార్థులకు ఘనంగా ఫేర్‌వెల్ పార్టీని 2025 ఏప్రిల్ 11న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం కాన్ఫరెన్స్ హాల్, సీ-బ్లాక్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితాలలో ఒక గొప్ప జ్ఞాపకంగా నిలిచిపోయేలా జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ అన్న వెంకట రాంబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తన సందేశంలో ఆయన విద్యార్థులకు ఆసక్తికరమైన సందేశం అందించారు. “విద్య అనేది పాఠశాలలో మాత్రమే కాదు, జీవనంలో ప్రతి దశలో కొనసాగుతుంది. మీరు ఎక్కడ ఉన్నా, క్రిష్ణా చైతన్య సంస్థను ప్రతిష్టాత్మకంగా నిలుపుతూ ముందుకు సాగాలి” అని ఆయన పేర్కొన్నారు. ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ శ్రీ కృష్ణా చైతన్య తమ శుభాకాంక్షలు తెలియజేస్తూ “మన విద్యార్థులు ప్రపంచంలో ఏ స్థానంలో ఉన్నా విజయం సాధించాలని, వారి ప్రతిభ మన సంస్థకు గర్వకారణంగా మారాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారెడ్డి, విద్యార్థులకు వ్యక్తిగతంగా శుభాకాంక్షలు తెలిపారు. ‘కృషి, నిబద్ధత, ఆత్మవిశ్వాసం అనే మూడు మూల స్తంభాలతో మీరు మీ లక్ష్యాలను సాకారం చేసుకోగలరు” అని ఉత్సాహపరిచారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు:** ఈ కార్యక్రమంలో విద్యార్థుల సృజనాత్మకత అభినందనీయం. హృదయాన్ని హత్తుకునే గీతాల రూపంలో సంగీత ప్రదర్శనలు, ఆధ్యాత్మికత, స్నేహం, సమాజంపై ఆధారిత నృత్యాలు, వినోదాత్మక హాస్య నటనలు, ఫోటో మిమోరీ వీడియోస్ ద్వారా గత నాలుగేళ్ల జ్ఞాపకాలను గుర్తుచేసే క్షణాలు, అన్నీ కలగలిపి ఈ వేడుకను మరపురాని మధురానుభూతిగా మార్చాయి.

**విద్యార్థుల కృతజ్ఞతలు:** విద్యార్థులు తమ అనుభూతులను పంచుకుంటూ, టీచర్లు అందించిన మార్గదర్శకత, మద్దతు పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారు తమ తల్లిదండ్రులు, అధ్యాపకులు, స్నేహితుల మద్దతుతో తమ ప్రయాణం విజయవంతంగా కొనసాగిందని చెప్పారు.

**విభాగాధిపతి, ఫ్యాకల్టీ సిబ్బంది పాత్ర:** విభాగాధిపతి, టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది అందరూ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేశారు. కార్యక్రమంలో ప్రతి దశను ప్రణాళికాబద్ధంగా రూపొందించి, సమయ పాలనతో, విద్యార్థుల గుర్తుండిపోయే మధుర జ్ఞాపకాలతో అలరించారు. ఈ ఫేర్‌వెల్ పార్టీ, విద్యార్థుల జీవితాల్లో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచి, వారు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రేరణగా నిలిచేలా నిర్వహించబడింది.





# జ్యోతిరావుపూలే చిత్రపటానికి ఘన నివాళులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)**

వియం రంగా సెంటర్, రామ్ నగర్, ఒంగోలు నందు ప్రకాశం జిల్లా కాపు సంఘం కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లా కాపు సంఘం ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవ కుమార్ మాట్లాడుతూ సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల బాంధవుడు, సమ సమాజ స్థాపనకు కృషి చేసిన కృషిబలుడు, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రధాత మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. జ్యోతిరావు పూలేని ఈతరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షులు నరహరి సాంబయ్య, చింతలపల్లి నారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు, కాపు సంఘం నాయకులు బూదె రామ్ రాజ్‌కుమార్, కొల్లా హనుమంతరావు, అయినాబత్తిన గోపి కృష్ణ, వల్లంశెట్టి హనుమంతరావు, మేకలనారాయణ, చెన్నంశెట్టి శివ, లింగిశెట్టి సుబ్బారావు, రావెళ్ళ ఆంజనేయులు, అడుసుమిల్లి వీరబ్రహ్మం, టంగా సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఈ దేశానికి అందించిన సేవలు మరువలేనివి




**కుక్కమూడి ప్రసాద్**

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 11)**

భారతదేశ తొలి సంఘసంస్కర్త సామాజిక కార్యకర్త రచయిత మహాత్మ జ్యోతిరావు పూలే ఈ భారత సమాజానికి అందించిన సేవలు మరువలేనివని,ఆయన సమాజంలోని అంటరానితనం కుల నిర్మూలన కోసం పోరాటం చేసి అట్టడుగు వర్గాల కోసం వారి అభ్యున్నతి కోసం, హక్కుల కోసం పోరాడిన సామాజిక విప్లవ కారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ,విద్య ద్వారానే నిమ్న జాతులకు విముక్తి లభిస్తుందని దృడ సంకల్పంతో అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యను అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుకుమూడి ప్రసాద్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడి రవి మాట్లాడుతూ 180 సంవత్సరాల క్రితం భారత సమాజంలో అంటరానితనం తప్పు అని చాటి చెప్పి అట్టడుగు వర్గాలును చైతన్యపరిచిన మహనీయుడు బ్రాహ్మణిజానికి వ్యతిరేకంగా ఉద్యమించిన పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు.శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే యొక్క జయంతి కార్యక్రమాలు జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు.బీసీ సంఘం మాచర్ల నియోజకవర్గ అధ్యక్షురాలు వరదల జ్యోతి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద కులాలు చదువుకోవడానికి కృషిచేసిన మహనీయులు విద్య ద్వారానే సమాజంలో వివక్షను జయించవచ్చని చాటి చెప్పినటువంటి పూలే దంపతులు సేవలు ఎనలేనివని అన్నారు. ఎం సి పి ఐ యు డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించినప్పుడే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అలాంటి మహనీయుల సేవలను గుర్తు చేసుకోవడం సంతోషం ఉందన్నారు. ఈ నెల 11న శుక్రవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని ఆయన విగ్రహం వద్ద దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం, బీసీ సంఘం శ్రీ వీరబ్రహ్మేంద్ర ప్రజా హక్కుల పరిరక్షణ సమితి టిడిపి ఎస్సీ సెల్, ఎం సిపిఐయు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మొదటగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ మహాత్మ జ్యోతిరావు పూలే కొనసాగిస్తాం పూలే ఆశయాలు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడి రవి,బీసీ సంఘం మార్చల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి ,శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరావు, జమ్మలమడక తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి సురేష్



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 11)**

మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా కొండపిలోని స్థానిక జండా చెట్టు సెంటర్లో కొండపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వసంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మాజీ మంత్రి, వైసీపీ పిఏసి సభ్యులు,కొండపి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్. అనంతరం కేక్ కట్ చేసి ఇతరులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చి రెడ్డి,మండల కన్వీనర్ అరికట్ల కోటిలింగయ్య, వైస్ ఎంపీపీ రావులపల్లి కోటరాజు, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు వన్నూరు, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు,బచ్చలకోటు మండవ మాలకొండయ్య, దివి శ్రీనివాసరావు, పర్చూరు శ్రీనివాసరావు, మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గౌరెడ్డి రమణారెడ్డి, నెన్నూరుపాడు రమణారెడ్డి, పరుచూరి సుబ్బయ్య, మోపర్తి నారాయణ, రామయ్య, కోడిపిల్ల ప్రసాద్, శేషు, రాజబాబు, శంకర్, శివకృష్ణ, బ్రహ్మయ్య, కార్తీక్, కోటి, కోర్నేలు, యాకోబు, నజీర్, వినోద్, మహేష్, సాంబశివరావు, సుల్తాన్, మస్తాన్, వేణు, శశి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాల సాధనకు కృషి చేయాలి

### సామాజిక ఉద్యమ నాయకుడు సింగా ప్రసాద్









**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 11)**

యర్రగొండపాలెం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో, పూర్ణ కంటి తిరుమలరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో పాల్గొని మహనీయుల ఆశయాల సాధన కోసం అందరు కృషి చేయాలని ముఖ్యఅతిథిగా పాల్గొన్న సామాజిక ఉద్యమ నాయకుడు సింగా ప్రసాద్ తెలియజేశారు. సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఏప్రిల్ 11 నుంచి ఏప్రిల్ 14 వ తారీకు వరకు అంబేద్కర్ జయంతి కలుపుకొని అందరూ ఉత్సవాలను ప్రతి గ్రామాలలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పూర్ణకంటి తిరుమలరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వి కృష్ణ గౌడ్, బీసీ సంఘం నాయకులు, లంబాడి హక్కుల బడుగు బలహీన వర్గాల వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు డి.మంత్రు నాయక్, భవన కార్మిక సంఘం నాయకులు యోగయ్య, బీసీ సంఘం నాయకులు గజ్జి వెంకటేశ్వర్లు, ప్రజా సంఘం నాయకుడు యు.రాజరత్నం, బొప్పూరి అబ్రహం, చిరదల నాసర్ బాబు, చిరదల మహేష్ బాబు, మానేపల్లి విశ్వరూపాచారి, దోర్నాల సిపిఐ మండల కార్యదర్శులు, తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## కాటమరాజు ఆలయ అభివృద్ధికి కృషి నూతన అధ్యక్షుడు గుమ్మా గంగరాజు యాదవ్

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 11)**



యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని దేవరాజు గట్టు గ్రామంలో కాశినాయన ఆశ్రమంలో కాటమరాజు దేవస్థాన నూతన అధ్యక్షుడుగా నియమించబడిన గుమ్మా గంగరాజు యాదవ్‌కు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల యాదవులు పాల్గొని ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. నూతన అధ్యక్షుడు గుమ్మా గంగరాజు యాదవ్ మాట్లాడుతూ శ్రీ వేణుతుల కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర స్థాయిలో ఉన్నటువంటి యాదవ పెద్దలందరి సహకారం తీసుకొని అభివృద్ధి పరుస్తానని అందరూ సహకరించాలని కోరారు. యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ లెడ్ క్యాప్ చైర్మన్ గూడూరు ఎలక్షన్ బాబు నూకసాని బాలాజీ బీద రవిచంద్ర తదితర రాష్ట్ర పెద్దలందరిని కలిసి త్వరలో కాటంరాజు ఆలయం వద్ద జరిగే సమావేశంలో ఆలయ అభివృద్ధికి చేయవలసిన కృషి గురించి వారి దృష్టికి తీసుకొద్దామని తెలిపారు. కాటమరాజు ఆలయ ముఖ్య బాధ్యులు పిఎల్‌పి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి యాదవ్ సహకారంతో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మిగతా అన్ని పార్టీల మాజీ ప్రస్తుత నాయకుల సహకారం తీసుకుని కాటంరాజు దేవస్థానాన్ని రాష్ట్రం స్థాయిలో గొప్పగా తీర్చిదిద్దేందుకు నూతన అధ్యక్షుడికి అందరూ సహకరించాలని అభ్యర్థించారు. సమావేశం అనంతరం గుమ్మా గంగరాజును పిఎల్‌పి యాదవును యాదవ సోదరులందరూ కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి. దోర్నాల ఎంపీపీ గుమ్మ పద్మజ ఎల్లేష్. మాజీ సర్పంచ్ ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, పాముల పోలరాజు యాదవ్, పాముల పోల్రాజు, జంగిలి పిచ్చయ్య, యాదవ్, మూడమంచు కొండ గురయ్యా, బత్తుల కాశయ్య,కోనంగి పాలంకయ్య, మాజీ సర్పంచ్ బత్తుల సాలయ్య, నీటి సంఘం ప్రెసిడెంట్ గుమ్మ అచ్చయ్య, మాయ సర్పంచ్ గుమ్మ వెంకటేశ్వర్లు, మాజి సర్పంచి శేఖర్, నక్క శ్రీను, తోకల ఎల్లయ్య, రాగాల ఈశ్వర్, ఋషికేశవ, బుర్రి వెంకటేశ్వర్లు అల్లం శ్రీను, పాముల పెద్దిరాజు, స్కూల్ చైర్మన్ పెద్ది మస్తాన్, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణను వెనక్కి తీసుకోవాలి

**(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 11)**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని కంభం గ్రామంలోని నిరసన తెలిపారు. స్థానిక అర్బన్ కాలనీ నందు మూడు మసీదుల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు మతాల పేరుతో ముస్లిం సమాజాన్ని అనగదొక్కాలని చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున నిరసన నిర్వహించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తున్నది గతంలో కూడా ఎన్ఆర్సి ,సిఏఏ వంటి చట్టాలు తెచ్చి ముస్లిం ప్రజలపై తన బలాన్ని చూపిస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశంలోని ముస్లిం ప్రజలపై విషం కక్కుతూ వస్తుంది. ఇప్పుడు సరికొత్తగా వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ముస్లింలు ధార్మిక ,సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టింది. ఈ చట్టం ముస్లింల ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప వక్ఫ్ బోర్డు ఆస్తుల అభివృద్ధికి కాదు. దుర్మార్గమైన సవరణలు చేస్తూ ముస్లిం ప్రజల ఆస్తులపై యుద్ధం ప్రకటించే ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేన తో సహా మరికొన్ని పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాలపై బలపరచడంతో ఈ బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్లో టిడిపి జనసేన వైఖరి లౌకికత్వానికి విఘాతం కలిగించాయి. సిపిఎం సహా ప్రతిపక్షాలు ఈ బిల్లును పార్లమెంటును గట్టిగా ఎదుర్కొన్నాయి. ఒకసారి వక్ఫ్ చేయబడిన ఆస్తులు శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగా ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికీ లేదని సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. భారత రాజ్యాంగంలోని 25 29 30 తదితర నిబంధనకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ముస్లింలపై చేస్తున్న వక్ఫ్ బోర్డు చట్ట సవరణను వెనక్కి తీసుకోవాలని ముస్లింలపై కొత్త కొత్త చట్టాలు తెచ్చి భారత దేశంలోని ప్రజల మతాల మద్య చిచ్చు పెట్టవద్దని ప్రశాంతంగా ఉన్న భారతదేశాన్ని నాశనం చేయొద్దని ముస్లిం ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కంభం మండల సిపిఎం నాయకులు షేక్ అన్వర్, ఎంపీజే పట్టణ కార్యదర్శి నాయబ్ రసూల్, కరిముల్లా, హుస్సేన్, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

## పూలే బాటలో నడవాల్సిన బాధ్యత ఉంది

### వైసీపీ జిల్లా అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)**



మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను స్మరించుకుంటూ ఆయన బాటలో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఆయన చేపట్టిన సంఘసంస్కరణలు నేటికీ ఆదర్శప్రాయమని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. బీసీ సెల్ ఆధ్వర్యంలో ఒంగోలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జ్యోతిబాపూలే కి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఒంగోలు అసెంబ్లీ అసెంబ్లీ ఇన్చార్జ్ చుండూరి రవిబాబు, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ చైర్మన్ మాదాసి వెంకయ్య, మాజీ ఎమ్మెల్యే కసకుర్తి రాజన్న, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బొట్ల సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కటారి శంకర్, లీగల్ సెల్ అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఇమ్రాన్, కుట్టు బోయిన కోటి యాదవ్, అచ్చంపాడు ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి, ఎస్ఎన్ పాడు జడ్పిటిసి దుంపా రమణమ్మ, బడుగు ఇందిర, భూమిరెడ్డి రవణమ్మ, టి మాధవి, బొప్పరాజు జ్యోతి,గోనెల మేరీ కుమారి, సన్నపురెడ్డి రమణమ్మ, పేరం ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్‌లకు, కూలీలకు పోలీసుల సూచన

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 11)**

జిల్లా ఎస్పీ ఆదేశాలతో కొండపి సర్కిల్ పరిధిలోని కొండపికి వచ్చే నాలుగు రహదారుల కట్టెల ట్రాక్టర్లు , పొగాకు ట్రాక్టర్లు ట్రక్కు పక్కన రెండు డోర్లు తెరిచి ఉన్న ట్రాక్టర్ డ్రైవర్లకు రోజువారి కూలీలకు ఏదైనా ప్రమాదం జరిగితే వచ్చే నష్టాలను కూలీలకు వివరించారు కొండపి పోలీసులు. కూలి పనికి వెళ్లేటప్పుడు టాక్టర్ మధ్య భాగంలో కూర్చుని వెళ్లి పనులు చేసుకోవాలని , ట్రక్కు ఇరువైపులా కూర్చొని ప్రయాణం చేసే వారికి వాటి వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే నష్టాలను అనర్థాలను తెలియజేస్తు కూలి పనులకు వెళ్లేవారు జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని కొండపి సిఐ సోమశేఖర్, ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అంకారావు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 11)**

మండల కేంద్రమైన పొన్నలూరులో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత వైసీపీ శ్రేణులు జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ అభ్యున్నతకు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పూలే చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు, వైసీపీ కొండపి నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు పల్నాటి వెంకటేశ్వర రెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, చౌటపాలెం సర్పంచ్ అనుమోలు ప్రసాద్, వైసీపీ సీనియర్ నాయకులు దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, కర్ణ మస్తాన్‌రెడ్డి, తెల్ల బాల్‌రెడ్డి, బీసీ నాయకులు తన్నీరు మల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాల్సిందే

### కొండపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీపతి సతీష్ డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 11)**

నియోజకవర్గంలోని టంగుటూరు మర్రిపూడి పొన్నలూరు కొండేపి మండలాల్లో పొగాకు రైతులకు కనీసం మద్దతు ధర దొరకక తీవ్ర నష్టాల్లో గురవుతున్నారని కొండపి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినతి పత్రం కొండేపి ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో మురళి కొండేపి అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరక కుమార్‌కు సమర్పించారు. పొగాకు బోర్డు వేలం అధికారులు ఆర్భాటంగా క్వింటాకు 28 వేల రూపాయలు మొదటి రెండు రోజుల్లో ఇచ్చి వారం తిరగకముందే 24 వేల రూపాయలకు పడిపోయిందని, ఇది కేవలం దళారులకు లబ్ధి చేకూర్చే కార్యక్రమం తప్ప వేరొకటి కాదు అని సతీష్ విన్నవించారు. పొగాకు కొనుగోలుదారులు వేరే రాష్ట్రంలో కొనుగోలు చేస్తున్నారన్నారు. అందువలన ఇక్కడ రేట్లు తగ్గాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఈ వ్యవహారం మీద కలెక్టర్ జోక్యం చేసుకొని పొగాకు రైతులకు క్వింటాకు 28 వేల రూపాయలు వచ్చే విధంగా చొరవ చూపాలని పొగాకు రైతులను ఆదుకోవాలని సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు సిపిఐ ఎంఎల్ వై చంద్రశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి ఆర్ లక్ష్మి,సిపిఎం జిల్లా నాయకులు కేజీ మస్తాన్,కొండేపి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుంటపల్లి శ్రీనివాసరావు,కొండేపి కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు జి.పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి కార్యక్రమం

**పూలే విగ్రహానికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు.**

**ఆధునిక భారత సమాజంలో ఆశాజ్యోతి పూలే మహనీయుడు**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య**



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 11)**

భారత సమాజంలో అణగారిన వర్గాలకు విద్యతోపాటు స్వేచ్ఛ స్వాతంత్రం హక్కుల స్వాలంబన కోసం తుది శ్వాస వరకు శ్రమించిన మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం సిపిఐ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పట్టణ పరిధిలో కోవూరు రహదారిలో గల పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య మాట్లాడుతూ ఆధునిక భారత సమాజంలో అణగారిన వర్గాల కు ఆ వర్గాల ప్రజలకు అండగా నిలబడిన బలహీనవర్గాల ముద్దుబిడ్డ పూలే అని కొనియాడారు. రెండు శతాబ్దాల క్రితం అంబేద్కర్ కన్నా ముందు భారత సమాజంలో బలహీన వర్గాలకు విద్య అందనంత దూరంలో ఉన్న నేపథ్యంలో పాఠశాలలు ఏర్పాటు చేసే అక్షర విజ్ఞానం అందించిన ఆపరా మేధావి పూలే అని కొనియాడారు. స్వయంగా తన భార్యతో మహిళలకు పాఠశాలలు పెట్టించి వంటింటికే పరిమితమైన మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు పూలే అని అన్నారు. అలాంటి పూలే ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనందమోహన్, దుర్గాప్రసాద్, బాల బ్రహ్మాచారి, ఉప్పుటూరి మాధవరావు,అల్లూరి చంద్ర, పెయింట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిట్రా శీను, మద్దాల రాముడు, దమ్ము వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతి బా పూలే, సావిత్రి బాపూలేలకు భారతరత్న ప్రకటించాలి

**బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి**

**కుల గణన జరిపి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ పెంచాలి**

**జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమంలో దళిత నేత నీలం డిమాండ్**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)**

మహాత్మ జ్యోతిబా పూలే సావిత్రి సావిత్రి బా పూలే లకు భారతరత్న ప్రకటించాలని, అలాగే బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, కుల గణన జరిపి ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు పెంచాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఒంగోలు కొత్త మార్కెట్ వద్ద ఉన్న జ్యోతి బా పూలే జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ భారతదేశ సామాజిక విప్లవ చైతన్య మూర్తి జ్యోతిబా పూలే అని 200 ఏండ్ల క్రిందటే బ్రాహ్మణిజంపై తిరుగుబాటు చేసిన సామాజిక విప్లవకారులు అన్నారు. ఆనాటి మూఢాచారాలపై మూఢనమ్మకాలపై అంటరాని తనంపై విద్య అనే ఆయుధం ద్వారా దండేత్తిన దీచాలి పూలే అన్నారు. తాను మాత్రమే కాక తన భార్య సావిత్రి పూలేని కూడా చదివించి టీచర్ని చేసి అంటరాని కులాలకు ఆ



రోజుల్లోనే తన ఇంట్లోనే మంచినీళ్ల కోసం బావిని తవ్వించి ప్రత్యేక పాటశాలను ఏర్పాటు చేసిన ఘనత పూలే దన్నారు. ఆ రోజుల్లో చిన్న వయసులోనే భర్తలు చనిపోయిన విధవరాళ్లను చేరదీసి చదువు నేర్పించి మహిళా సంస్కరణ చేపట్టిన పూలే మరియు సావిత్రి పూలే అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చెప్పినట్లు తనకున్న ముగ్గురు గురువుల్లో ఒకరు కబీర్ మహాత్మ పూలే బుద్ధుడు అన్నారు. పూలే పెంపుడు కొడుకు యశ్వంతరావు పేరును సైతం అంబేద్కర్ తన సొంత కుమారునికి పెట్టుకొని పూలేపై అభిమానం చాటుకున్నాడన్నారు. అగ్రకుల బానిసత్వానికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా గులాం గిరి, చరణకోల లాంటి పుస్తకాలు అనేక చైతన్య గీతాలు రాసి బహుజనులను చైతన్యపరిచిన చైతన్య జ్వాలా పూలే అన్నారు. ఇటీవలే మహారాష్ట్ర ప్రభుత్వం పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది అన్నారు. తాను బీసీలమని చెప్పుకుంటున్న ప్రధానమంత్రి మోడీ పూలే దంపతులకు భారతరత్న అవార్డు ప్రకటించాలన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీలకు వలె బీసీలకు కూడా ఎంఎల్ఏ, ఎంపీ స్థానాల్లో రిజర్వేషన్ సీట్లు కేటాయించాలన్నారు. అలాగే జనాభా లెక్కలు తీయకుండా అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేస్తున్న మోడీ చంద్రబాబు ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ బీసీ జనాభా నిర్ధారణ కొరకు కుల గణన చేయాలని అదే పూలేకి ఇచ్చిన నిజమైన నివాలేని నీలం అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు జనాభా దామాషాలో విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలు లేకుండా అగ్రకుల ఫ్యూడల్ పార్టీలకు కను సన్నల్లో సామాజిక అన్యాయంపై బహుజనులు సమరం చేయాలని దళిత నేత నీలం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దారా అంజయ్య, కాకుమాను రవి ,కస్తుర్తి రాజు ,దారా కోటేశ్వరరావు, ఎస్ కే హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## పూలే ఆశయాలను, సమాజసేవా భావాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

**మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఎస్పీ ఏఆర్ దామోదర్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)**

విద్యతోనే మహిళలు అన్ని రంగాలలో రాణిస్తారని గుర్తించిన మహనీయులు జ్యోతిరావు పూలే అని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పేర్కొన్నారు. సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యభివృద్ధికై పాటుపడిన ఆదర్శ ప్రాయుడు మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ప్రకాశం జిల్లా ఎస్పీ , పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త, ఉద్యమకారుడు, సతీసహగమనం, అంటరానితనం వంటి అనేక సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేసారని, కుల వ్యవస్థ నిర్మూలనకు పాటు పడ్డారని, బాలికలు, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టారని, వితంతువులపై వివక్షను ఖండించారని, బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి కోసం, మానవ హక్కుల కోసం పోరాడిన మహోన్నత ఉద్యమకారుడని కొనియాడారు. జ్యోతిరావు పూలే గారు బాలికల విద్య కోసం మొట్టమొద్దటి పూనాలో పాఠశాలను ప్రారంభించారు. ఆయన స్ఫూర్తితోనే ఎంతోమంది మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గుర్తుచేశారు. 1888లో ఆయన చేసిన సామాజిక సేవకు గుర్తింపుగా "మహాత్మా" బిరుదు అందించారు. ఆయన ఆశయాలను, ఆయన తీసుకొచ్చిన సామాజిక చైతన్యాన్ని మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, రమణరెడ్డి, ఎఆర్ ఎస్ఐలు రవి కుమార్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**ప్రిన్సిపల్ కె శ్రీనివాసరావు**





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 11)**

మండల కేంద్రమైన ఉలవపాడు జీ వీ ఎస్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మహాత్మా జ్యోతీరావు పూలే 199వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.. శ్రీనివాసరావు జ్యోతీరావు పూలే స్త్రీ విద్య కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని జ్యోతీరావు పూలే దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

## జమిలి ఎన్నికల వలన ప్రజాస్వామ్యానికి ఎలాంటి నష్టం లేదు






**ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో వన్ నేషన్**

**'వన్ ఎలక్షన్' కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)**



రాష్ట్రాల అసెంబ్లీలతోపాటు పార్లమెంటుకూ ఒకేసారి ఎన్నికలు జరగాల్సిన ఆవశ్యకత, ప్రయోజనాలు, పరిణామాల గురించి తన అభిప్రాయాలు పంచుకున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 'ఒకే దేశం – ఒకే ఎన్నిక' ఈనాటిది కాదు. స్వాతంత్ర్యం వచ్చాక చాలా ఏళ్లపాటు దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత రాజకీయ అస్థిరత వల్ల దేశంలో ఎక్కడో ఒకచోట ఏవో ఎన్నికలు జరుగుతూనే వచ్చే పరిస్థితి ఏర్పడింది. దీని ప్రభావం దేశాభివృద్ధిపై పడింది. ఈ క్రమంలోనే మళ్ళీ 'ఒకే దేశం– ఒకే ఎన్నిక' పై నలభై ఏళ్ల కిందటే చర్చ మొదలైంది. జీవన్‌రెడ్డి కమిటీ నుంచి తాజాగా మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కమిటీ వరకు నివేదికలు ఇచ్చాయి. 'జమిలి' ఎన్నికల నిర్వహణ వల్ల ఎదురయ్యే ప్రశ్నల్లో మొదటిది వ్యయం. 2019 సార్వత్రిక ఎన్నికలకు అయిన ఖర్చు రూ.60 వేల కోట్లు. గత ఎన్నికలకు అయిన ఖర్చు రూ.లక్షా 30 వేల కోట్లు. అంటే రూ.65 వేల కోట్లు పెరిగింది. అలాగే రాజకీయ పార్టీలకు అయ్యే లక్షల కోట్ల ఖర్చు అదనం. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల అనవసర వ్యయం తగ్గించొచ్చు. ఆ డబ్బును ప్రజా సంక్షేమం కోసం వాడొచ్చు. మరోవైపు తరచూ ఎన్నికల నిర్వహణ వల్ల ఎలక్షన్ కోడ్ తో అభివృద్ధి కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడుతోంది. అధికారులు ఎన్నికల ప్రక్రియలో భాగమవడం వల్ల పాలన కుంటుపడుతోంది. జమిలి ద్వారా ఈ సమస్యలు తగ్గించొచ్చు. జమిలి ఎన్నికల ద్వారా రాష్ట్రాల హక్కులకు, ఆధిపత్యానికి గండి పడుతుందనేది మరో వాదన. నిజానికి రెండో సార్వత్రిక ఎన్నికల సమయంలోనే కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాతి ఎలక్షన్లలో తమిళనాడులో అన్నాదురై పార్టీ అధికారంలోకి వచ్చింది. దీని వల్ల ఆయా రాష్ట్రాల హక్కులకు ఎలాంటి ఇబ్బందీ రాలేదు. సమాఖ్య స్ఫూర్తి దెబ్బతినలేదు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'పై అనుమానాల్ని, అపోహల్ని తొలగించి ప్రజలందరి సమ్మతితోనే జమిలి ఎన్నికలు నిర్వహించాలనేది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రయత్నం. అందులో భాగంగానే 'ఒకే దేశం– ఒకే ఎన్నిక' గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2034 నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించాలనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఒకవేళ ఏదైనా కారణం వల్ల ఏ రాష్ట్రంలో అయినా మధ్యలోనే ఎన్నికలు జరపాల్సి వస్తే మిగిలిన కాలానికి మాత్రమే ఎన్నికలు జరుగుతాయి. దీనివల్ల ప్రజాస్వామ్యానికి ఎలాంటి నష్టం లేదు.

## టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 11)**



కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఉదయం మహాత్మ జ్యోతీరావుపూలే జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని కోవూరు రోడ్డులోని మహాత్మ జ్యోతీరావుపూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతీరావు పూలే జీవిత పోరాటం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆయన ఆశయాలే మనకు ప్రేరణ సమాజానికి సేవ చేయాలంటే ఆయన చూపిన మార్గంలో నడవాలి అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు వేణు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, వడ్డెళ్ళ రవిచంద్ర, సవిడిబోయిన వెంకటకృష్ణ, కొత్తూరు వెంకట సుధాకర్, చుండూరి శీను, గుమ్మ శివ, చిత్తారి మల్లికార్జున, అత్తంటి శివకృష్ణ, అద్దంకి మాల్యాద్రి, వడ్లమూడి చెంచు నారాయణ, యర్రా ముసలయ్య, లక్ష్మణరావు, దాసరి ప్రమోద్, మురళీకృష్ణ, కొమర రమణయ్య, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పశువైద్యశాలలను తనిఖీ చేసిన జిల్లా పశుసంవర్థశాఖ అధికారి డాక్టర్ కె బేబీ రాణి







**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 11)**

స్థానిక పశువైద్యశాలను, చౌటపాలెం పశు వైద్యశాలను శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కె బేబీ రాణి రికార్డులు తనిఖీ చేసి పరిశీలించారు. ఆమె పాడి రైతులతో మాట్లాడుతూ వేసవిలో పశువులను వేడి నుంచి కాపాడటానికి తగినంత నీరు అందించడం, నీడ గల ప్రదేశాల్లో ఉంచడం, పచ్చి మేత వేయటం మధ్యాహ్నం వేడిని నివారించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులకు వడదెబ్బ తగలకుండా తగ సూచనలు, సలహాలు తెలిపారు. అనంతరం వెంకుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న పశువుల నీటి తొట్టెలను పరిశీలించి, చౌటపాలెంలో పశువుల మేతకు సంబంధించిన విత్తనాలను పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు పి కోటేశ్వరరావు, శివరామకృష్ణ,వెటర్నరీ అసిస్టెంట్ పి.మాల్యాద్రి పశు వైద్య సహాయకురాలు షేక్ ముబీనా, తదితరులు పాల్గొన్నారు

## బైక్ దొంగ అరెస్టు

### రూ.4.30 లక్షల విలువ గల 7 బైకులు స్వాధీనం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 11)**

పొదిలి, చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో మోటారు సైకిళ్ళ దొంగతనాలు జరుగుతున్న క్రమంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ వాటిని ఎలాగైనా చేధించాలనే ఆదేశాలతో దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ పర్యవేక్షణలో పొదిలి సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ వి వేమన తన సిబ్బందితో కలిసి బైకులు దొంగతనాలు చేస్తున్న వారి పై ప్రత్యేక నిఘా ఉంచారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బైకుల దొంగను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.4.30 లక్షల విలువ గల 7 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ వి వేమన తెలిపిన వివరాల మేరకు ముద్దాయి నూడిల్స్, రెస్టారెంట్ల నందు వంటపని చేసే గుడిపాటి మనికంఠ గా గుర్తించినట్లు తెలిపారు. ముద్దాయికి మందు తాగడం వంటి చెడు అలవాట్లు ఉన్నాయి. తన స్నేహితులతో కలిసి జలసాలు చేస్తుండే వాడు. కానీ అతడికి వచ్చే కూలీ డబ్బులు జల్సాలకు సరిపడకపోవడంతో దొంగతనాలు చేసి అధిక మొత్తం సంపాదించాలనే దురుద్ధేశ్యంతో ఎవరూ లేని సమయంలో ఇంటి ముందు ఉంచిన మోటారు సైకిళ్ళను దొంగలించి వాటిని అమ్మి సులువుగా నగదు సంపాదించి జల్సాలు చేయవచ్చని 7 మోటారు సైకిళ్ళను దొంగతనం చేసినట్లు తెలిపారు. ఇతనిది హనుమంతునిపాడు మండలం మిట్టపాలెం గ్రామమమని ఎస్ఐ తెలిపారు. స్వాధీనం చేసుకున్న మోటారు సైకిళ్ళను బాధితులకు అందజేసే కార్యక్రమం చేపడతున్నట్లు ఎస్ఐ వి వేమన తెలిపారు.

## తల్లిదండ్రులు పిల్లలకు పోషకాహారాలు కల్పించాలి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 11)** మండలంలోని పాత సింగర బొట్లపాలెం గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. రమాదేవి మాట్లాడుతూ పోషణ పక్వాడ, న్యూట్రి గార్డెన్ కార్యక్రమాలు పోషకార లోపాన్ని తగ్గించడానికి ప్రజలకు పోషకాహారం గురించి అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం పోషకాహారానికి సంబంధించిన పండ్లు, కూరగాయలు ఔషధ మొక్కలను సాగు చేయటం, పోషణ పక్వాడ మరియు న్యూట్రి గార్డెన్ కార్యక్రమాల ద్వారా అంగన్వాడి కేంద్రాలలో పోషకాహార పక్షం నిర్వహించడం పోషకాహార తోటలను ఏర్పాటు చేయటం తదితర అంశాలను పిల్లల తల్లులకు తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలను పరీక్షలు నిర్వహించి వారికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుబ్బారావు, ఎం ఎల్ హెచ్ పి రాణి,ప్రసాదు, పి ,సునీత, పి అరుణ, గౌతమి, రామలక్ష్మి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పాలు కల్తీ పై నిఘా
# ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 11)

దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల పరిధిలో గతంలో పాలు కల్తీ జరిగింది కాబట్టి ఇప్పుడు కూడా ఆ విధంగా ఎవరైనా కల్తీ పాలు తయారు చేస్తున్నారు అని పూర్తిస్థాయిలో నిఘాబెట్టి అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, దర్శి సీఐ వై రామారావు ఆధ్వర్యంలో ఒక ప్రణాళిక రచించుకొని గత పది రోజుల నుండి ఆకస్మిక దాడులు చేశారు. దర్శి సీఐ వై రామారావు మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సిబ్బంది అందరికీ ఒక్కొక్కరికి ఒకటి రెండు గ్రామాలను అడాప్టేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ అడాప్టేషన్ పోలీస్ సిబ్బంది వారికి అప్పగించిన గ్రామంలో ఎంతమంది పాలు సేకరిస్తున్నారు? వారికి ఎవరెవరు రైతులు పాలు పోస్తున్నారు? అలాగే ఆ రైతులకు ఎన్ని ఆవులు లేదా గేదెలు ఉన్నాయి? వారికి ఉన్న ఆవులు లేదా గేదెలకు తగ్గట్టుగా కేంద్రానికి పాలు వస్తున్నారా లేదా అదనంగా పోస్తున్నారా అనేటువంటి వివరాలను కూడా సదరు విలేజ్ అడాప్టెడ్ పోలీసు సిబ్బంది ద్వారా సేకరించి, ప్రతిరోజు కూడా గ్రామాలలో పాలు పితికే సమయాలలో పోలీసు సిబ్బంది లుంగీలు పంచలు తల గుడ్డలు కట్టుకుని సాధారణ వ్యక్తుల మాదిరిగా వెళ్లి ఆ గ్రామాలలో నిఘా పెట్టి ఆకస్మికంగా తనిఖీలు కూడా చేశామన్నారు. దర్శి,ముండ్లమూరు, తాళ్లూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ముగ్గురు సబ్ ఇన్స్పెక్టర్లు వారి కింద ఉన్న సిబ్బంది అందరూ కూడా ప్రతిరోజు కొన్ని కొన్ని గ్రామాలను ఎంచుకొని ఆకస్మికంగా ఈ పాలు కల్తీ గురించి తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. సాధారణంగా కల్తీ పాలు తయారు చేయడానికి కొంతమంది గతంలో పామాయిల్ , యూరియా ఇంకా ఇతరత్రా హానికర పదార్థాలను కలిపి వారికి సహజంగా వచ్చిన పాలకంటే రెండంతలు పాలు తయారు చేసి కేంద్రానికి పోసేవారు. సమాజంలో పుట్టిన పసిబిడ్డ దగ్గర నుండి ముసలి వారి వరకు కూడా పాలు, పాల పదార్థాలను ఆహారంగా తీసుకుంటా ఉంటారు . దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికి పాలు ఎంతో అవసరం ఉంటుంది. అటువంటి పాలు మరియు పాల పదార్థాలలో కల్తీ అంటే పామాయిల్ యూరియా ఇంకా ఇతర హానికర పదార్థాలను కలిపి సొమ్ము చేసుకోవడం అమానవీయమన్నారు. గ్రామాలలో రైతాంగం కానీ ఇంకా ఎవరైనా వ్యాపారస్తులు గాని ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశకు పోయి పాలల్లో ఎవరైనా ఈ హానికర పదార్థాలు కలిపినట్లయితే అటువంటి వారి మీద చట్టపరంగా కఠిన చర్యలు కూడా తీసుకొనబడుతుందన్నారు. దర్శి సర్కిల్ పరిధిలో ప్రతిరోజు కూడా గ్రామాలలో గాని పాల కేంద్రాల్లో గాని డైరీలలో గాని పోలీసు వారి మెగా పెట్టి ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఉన్నామన్నారు. ఎవరైనా పాలు కల్తీ చేస్తున్నట్లు మీకు సమాచారం ఉన్నట్లయితే అటువంటి వారి గురించి స్థానిక ఎస్ఐ లేదా సర్కిల్ ఇన్స్పెక్టర్ కానీ సమాచారం ఇచ్చినట్లయితే వారి పట్ల కఠినంగా వ్యవహరించబడుతుందన్నారు. సమాచారం ఇచ్చినటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందన్నారు. దర్శి, చుట్టుపక్కల మండలాలకు పాలు కల్తీ చేస్తారనే చెడ్డ పేరుని పోగొట్టుకునేందుకు ప్రజలు సహకరించాలని కోరుకుంటున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దర్శి సర్కిల్ వై రామారావు తెలిపారు.




## పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ




(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 11)

పొదిలి నగర పంచాయితీలోని చిన్న బస్టాండ్ సెంటర్ మసీదులో పొదిలిలోని లాల్ ఫాండేషన్ సంస్థవారు ప్రతిరోజు మధ్యాహ్నం పేదలకు ఉచితంగా భోజన పాకెట్లను దాదాపు 1926 రోజుల నుంచి పంపిణి చేస్తూ ఇప్పటి వరకు 2,56,000 పాకెట్లను అందించారు. ఈ సందర్భగంగా పొదిలి మండల విద్యాశాఖధికారి మామిళ్లపల్లి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పేదలకు భోజన పాకెట్లను పంపిణి చేశారు. 1926 రోజుల నుండి ఏ రోజు ఆపకుండా ఇంత గొప్పగా కార్యక్రమం నిర్వహిస్తున్న లాల్ ఫాండేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి సుబ్బారెడ్డి, జిలాని, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను పై 50 శాతం వడ్డీ తగ్గింపు
## ఈ నెల 30 వరకు గడువు పెంపు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 11)

ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారికి ఇప్పటి వరకు వున్న వడ్డీ నుండి 50% వడ్డీ మాఫీ చేసి ఉన్నట్లు పొదిలి నగరపాలక సంస్థ కమిషనర్ పి శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు పాత బకాయిలతో కలిపి 2025 - 26 ఆర్థిక సంవత్సరం వరకు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారి ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నుల పై ఉన్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీని తగ్గించబడును అలాగే 2025 -26 ఆర్థిక సంవత్సరమునకు గల ఇంటి పన్ను ఏక మొత్తం చెల్లించిన వారికి ఇంటి పన్ను పై ఐదు శాతం రాయితీ కలదు కావున పట్టణ ప్రజలు ఈ సువర్ణ అవకాశమును సద్వినియోగం చేసుకొని , మీ మీ ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించి 50శాతం వడ్డీ మినహాయింపు మరియు ఐదు శాతం పన్ను తగ్గింపు పొందాలన్నారు. ఈ అవకాశం తేదీ 30-04-2025 వరకు మాత్రమే ఉందన్నారు. అలాగే పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆదివారము మరియు పండుగ సెలవు దినములలో కూడా ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నులు కట్టించుకొను కౌంటర్ తెరిచి ఉంచబడుతుందన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి నివాళులర్పించిన ఇమ్మడి కాశీనాథ్




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 11)

జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, బట్టగిరి మురళి, ప్రసాద్, బెల్లంకొండ రామకృష్ణ, ఆరేపల్లి వెంకటేశ్వర్లు, గుండెబొమ్ము శ్రీను, గ్రంధే మోహన్, శివ సింగ్, గ్రంధే కిషోర్, గ్రంధే చిన్న, గ్రంధే రంగనాథ్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిరియం వారి వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బుర్రా

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 11)

మండలంలోని చాకిచెర్ల గ్రామంలో శుక్రవారం మిరియం వారి వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. మిరియం శ్రీనివాసులు, సుమతి ఏకైక కుమారుడు తిరుమల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులైన తిరుమల, వసంత లక్ష్మిలను ఆశీర్వదించారు.




## ఎమ్మెల్యే దామచర్లకు శ్రీకృష్ణదేవరాయ సత్కారం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 11)

తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి కార్యవర్గం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను శుక్రవారం ఆయన కార్యాలయంలో కలిసి శాలువా, జ్ఞాపిక పుష్పమాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఉగాది కవితా మహోత్సవాలను నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సేవాసమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, నాగభైరవ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ ఆదినారాయణ, సింహాద్రి జ్యోతిర్మయి, నాళం నర్సమ్మ, బీరం అరుణ, తూము రాజేష్, పసుపులేటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పార్టీలతో రాజకీయ సమావేశం

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 11)



జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశాల ప్రకారం ఈ నెల 11వ తేదీన ఉదయం 11 గంటలకు కొండపి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన పొలిటికల్ పార్టీ ప్రతినిధులు, అసిస్టెంట్ ఎలెక్టోరల్ అధికారులతో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎ కుమార్ అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం నందు పొలిటికల్ పార్టీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లకు ఆధార్ అనుసంధానము, క్రొత్తగా నమోదు చేయవలసిన ఓటర్లను గుర్తించి వారితో ఫారం.6 అప్లై చేయించడం, అలాగే సదరు పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా మరణించిన వారిని గుర్తించి వారిని ఓటరు లిస్టు నుండి తొలగించుటకు, ఓటరు లిస్టు నందు గల ఓటర్ల విషయంలో ఏదైనా తప్పులు ఉన్నచో, ఒక చోట నుండి మరొక చోటుకు ఓటును బదిలీ చేసుకోవాల్సి వచ్చినచో వాటిని ఫారం.8 ద్వారా అప్లై చేయించు విషయంలో బీఎల్‌వోలకు సహకారం అందించాలని తెలిపారు. అలాగే 1200 ఓటర్లు కంటే ఎక్కువుగా గల పోలింగ్ కేంద్రములు, 2 కి.మీ కంటే ఎక్కువ దూరం గల పోలింగ్ కేంద్రములను గుర్తించి తగు చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి, మర్రిపూడి, టంగుటూరు, జరుగుమల్లి మండలాలకు సంబంధించిన అసిస్టెంట్ ఎన్నికల అధికారులు, తహశీల్దార్లు ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ పి సురేఖ, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ డి వెంకటేశ్వరరెడ్డి, అన్ని మండలాలకు సంబందించిన పొలిటికల్ పార్టీ ప్రతినిధులు కేజీ మస్తాన్, సీపీఎంఐ(ఎం) ఆర్ లక్ష్మి, సీపీఐ టి కృష్ణారెడ్డి, టీడీపీ వై చంద్రశేఖర్, సీపీఐ(ఎంఎల్), ఎం సతీష్, జి పోలయ్య, ఐఎన్‌సీ తదితరులు, ఎన్నికల ఆపరేటర్‌లు పాల్గొన్నారు.




## అల్లినగరం హైస్కూల్లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

(షణ్ముఖ వెలుగు, కొమరోలు, ఏప్రిల్ 11)

మండలంలోని అల్లినగరం మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి గొప్ప సామాజిక సంఘసంస్కర్త మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అదేవిధంగా సతి సహ గమనం నిర్మూలనపై కందుకూరి వీరేశలింగంతో పాటు పోరాటం చేసిన మహనీయుడు అని ఆయన ఆశయాలను యావత్ భారత దేశ ప్రజలందరూ గుర్తుంచుకొని కొనసాగిం చాలని ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటనారాయణ, కోటేశ్వరరావు, సుజాత, చంద్రమోహన్, ప్రకాశరావు, శివరాం, గురవయ్య, సిబ్బంది పకీరయ్య, అశ్విని, విద్యార్థులు పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సమన్వయ కమిటీ సమావేశం




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 11)

ఈ నెల 11 నుంచి 29 వరకు జరిగే చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను అన్ని శాఖలు సమన్వయం చేసుకోవాలని సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ సూచించారు. స్థానిక మార్కాపురం పట్టణంలో శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ సమావేశంలో సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మాట్లాడుతూ ఉత్సవాల సమయంలో చేయాలని అదేవిధంగా ముఖ్యంగా పారిశుద్ధ్యం, విద్యుత్, పోలీస్ శాఖలు, డాక్టర్సు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వీధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఏర్పాట్లపై భక్తుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదన్నారు. ఈ ఉత్సవాలు ఈనెల మొత్తం ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి టెంపుల్ ఈవో గొలమర శ్రీనివాస్ రెడ్డి మరియు డి.ఎస్.పి నాగరాజు. ఎమ్మార్వో చిరంజీవి. ఆయా శాఖ అధికారులు బిజెపి నాయకులు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

### నివాళులర్పించిన మంత్రి ఆనం, సోమిరెడ్డి, కలెక్టర్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 11)

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నగరంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నగరంలోని బాలాజీనగర్ పూలే బొమ్మ సెంటర్‌లో పూలే దంపతుల విగ్రహాలకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, పలువురు బీసీ సంఘ నాయకులు, ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు పూలే అని, పేదవర్గాల కోసం పూలే చేసిన సేవలను కొనియాడారు. పూలే అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ పయనించి బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

